# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 83 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -25- మార్చి- 2025


## రైలు నుంచి దూకిన యువతి...
## హైదరాబాద్‌లో భద్రతపై కేటీఆర్ ఆందోళన

- యువకుడు అత్యాచారయత్నం చేయడంతో ఎంఎంటీఎస్ నుండి దూకిన యువతి
- గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి
- నగరంలో నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకడటం లేదన్న కేటీఆర్




హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో పట్టపగలు నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకాడటం లేదని, ఇందుకు ఎంఎంటీఎస్ రైలు నుంచి ఒక యువతి దూకిన ఘటనే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అత్యాచారయత్నం నుంచి తప్పించుకోవడానికి ఓ యువతి కదులుతున్న రైలు నుంచి దూకవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరమని కేటీఆర్ అన్నారు. ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను డిమాండ్ చేస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీసులు, తెలంగాణ మహిళా-శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ బాధితురాలికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఈ అంశం రైల్వేల పరిధిలో ఉన్నప్పటికీ, ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు అని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నట్లు

## కేసీఆర్ శాసనసభకు హాజరుకావడం లేదని
## గజ్వేల్ ప్రజలు పాదయాత్రతో వచ్చి ఫిర్యాదు చేశారు

- గజ్వేల్ నుంచి నర్సారెడ్డి సారథ్యంలో వందలాది మంది వచ్చి తనను కలిశారన్న ముఖ్యమంత్రి
- వారు పాదయాత్రతో వచ్చి తనను కలిశారన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ సభకు రాకపోవడంతో ప్రజాసమస్యలు ప్రస్తావనకు రావడం లేదని చెప్పారన్న సీఎం




హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి, శాసనసభ్యుడు కె. చంద్రశేఖర్ రావు శాసనసభకు హాజరుకాకపోవడం వల్ల తమ నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలు సభలో ప్రస్తావనకు రావడం లేదని గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన పలువురు తనకు ఫిర్యాదు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ ద్వారా తెలియజేశారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి నర్సారెడ్డి సారథ్యంలో వందలాది మంది పాదయాత్రగా వచ్చి తనను కలిశారని ముఖ్యమంత్రి తెలిపారు. వారిని చూస్తే ఆనాడు గజ్వేల్ గడ్డపై నిర్వహించిన 'దళిత - గిరిజన దండోరా' కార్యక్రమం గుర్తుకువచ్చిందని ఆయన అన్నారు. కేసీఆర్ సభకు హాజరుకాకపోవడంతో తమ నియోజకవర్గ సమస్యలు సభలో చర్చకు మిగతా..2లో

## ఆ బిడ్డ దీన స్థితికి
## బాధ్యులు ఎవరు?




- ఎంఎంటీఎస్ రైల్లో ఉద్యోగినిపై అత్యాచార యత్నం
- రాష్ట్రంలో ప్రతి నెల 250 అత్యాచార ఘటనలు నమోదవుతున్నాయన్న హరీశ్
- కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని మండిపాటు

ఎంఎంటీఎస్ రైల్లో ఉద్యోగినిపై అత్యాచార యత్నం కలకలం రేపింది. ఈ ఘటన యావత్ తెలంగాణ మిగతా..2లో

## ఏపీ ఉద్యోగులకు
## పండుగలాంటి వార్త

- ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు పండుగలాంటి వార్త అందించింది.
- మొత్తం రూ. 6 వేల 200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.
- రాష్ట్రంలోని ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ శుభవార్త

అమరావతి: ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు పండుగలాంటి వార్త అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తోంది. ఎంప్లాయిస్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం ఉదయం 11.30 గంటల నుంచి ఉద్యోగుల ఖాతాల్లో బకాయిలు పడుతున్నాయి. మిగతా..2లో

## విశాఖ, కడపలో
## స్థానిక సంస్థల రాజకీయ వేడి...



- విశాఖలో మేయర్ పీఠంపై కన్నేసిన కూటమి
- కడపలో మార్చి 27న జడ్పీ చైర్మన్ ఎన్నిక
- తమ సభ్యులను కాపాడుకోవడంపై దృష్టిసారించిన వైసీపీ

విశాఖ, కడపలో స్థానిక సంస్థలకు సంబంధించి రాజకీయ వేడి నెలకొంది. విశాఖలో మేయర్ పీఠం చేజిక్కించుకోవడంపై కన్నేసిన కూటమి... మేయర్ హరి వెంకటకుమారికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ఇచ్చింది. దాంతో నగర పాలక సంస్థలో బలపరీక్ష అనివార్యమైంది. మేయర్ పీఠం దక్కించుకోవాలంటే కూటమికి 64 ఓట్లు కావాలి... మిగతా..2లో

## తిరుమలలో ఈ రూల్స్ పాటించాల్సిందే..
# టీటీడీ సంచలన నిర్ణయం

- దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం..
- వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో పాలకమండలి ఆమోదం
- ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు టీటీడీని ఆదేశించారని




తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి ఇవాళ(సోమవారం) సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో పాలకమండలి ఆమోదం తెలిపింది. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు టీటీడీని ఆదేశించారని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న మిగతా..2లో

## ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు..
# కేబినెట్ కూర్పుపై కసరత్తు



- రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు.
- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు.
- రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

హైదరాబాద్, మార్చి 24: పార్టీ అధిష్టానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. మిగతా..2లో

## రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి
# కనిపించకూడదు

- రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- వేసవి ప్రణాళికపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారలకు స్పష్టమైన ఆదేశాలు జారీ




అమరావతి : రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని.. ..అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్ర బాబు సచివాలయంలో నేడు సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మిగతా..2లో




## తెలుగు రాష్ట్రాల ప్రజలకు
## వాతావరణ శాఖ హెచ్చరిక..

- తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని
- రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది.
- తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది.

గత కొద్దిరోజుల నుంచి వాతావావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు
# వాతావరణ శాఖ హెచ్చరిక..

మొదటి పేజీ తరువాయి

దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

## కేసీఆర్ శాసనసభకు హాజరుకావడం లేదని గజ్వేల్ ప్రజలు పాదయాత్రతో వచ్చి ఫిర్యాదు చేశారు: రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. ప్రజా సమస్యల పట్ల నర్సారెడ్డి బాధతో, బాధ్యతతో వ్యవహరిస్తున్న తీరు అభినందనీయమని ముఖ్యమంత్రి కొనియాడారు. గజ్వేల్ పట్ల తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆ నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## ఆ బిడ్డ దీన స్థితికి బాధ్యులు ఎవరు?

మొదటి పేజీ తరువాయి

సమాజాన్ని కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే... ప్రభుత్వం, పోలీసులు, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కీచకుడి నుంచి కాపాడుకోవడానికి బాధితురాలు రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడిందని... గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ బిడ్డ దీన స్థితికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అత్యాచార కేసులు పెరిగాయని సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని చెప్పారు. డీజీపీ చెప్పిన లెక్కల ప్రకారం ప్రతి నెల 250 అత్యాచార కేసులు నమోదవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు మహిళలు అత్యాచారాలు, వేధింపులు, హత్యలకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకుని చూస్తోందని హరీశ్ విమర్శించారు. మహిళలకు భద్రత కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవాలని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని చెప్పడం కాదని... ముందు మహిళల మాన, ప్రాణాలకు భద్రత కల్పించాలని చెప్పారు.

## రైలు నుంచి దూకిన యువతి...
## హైదరాబాద్‌లో భద్రతపై కేటీఆర్ ఆందోళన

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటన ద్వారా వెల్లడవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. నేరస్థులు పట్టపగలు దారుణమైన నేరాలు చేయడానికి ఎందుకు భయపడటం లేదని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాకు చెందిన యువతి సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు ఎంఎంటీఎస్ రైలులో వెళుతోంది. ఆమె మహిళల కోచ్ ఎక్కింది. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఘటన జరిగినప్పుడు బోగీలో ఆమె ఒక్కతే ఉండటం గమనించి యువకుడు అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆమె కొంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందకు దూకింది. గాయపడిన ఆమెను పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ, కడపలో
## స్థానిక సంస్థల రాజకీయ వేడి...

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న బలం దృష్ట్యా మరో నలుగురు కార్పొరేటర్లు కూటమి వైపు వస్తే సరిపోతుంది. అయితే గెలుపు తమదేనని డిప్యూటీ మేయర్ జీఎం శ్రీధర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అవతలి పక్షం వైపు వెళ్లిన వారు కూడా మళ్లీ తమ గూటికే రాబోతున్నారని అన్నారు. జగన్, బొత్స, అమర్నాథ్ ల అండదండలతో బలపరీక్షలో తామే నెగ్గబోతున్నామని అన్నారు. అటు కడప జిల్లా పరిషత్ లోనూ ఇదే తరహా సీన్ నెలకొంది. కడప జెడ్పీలో మొత్తం 50 స్థానాలు ఉండగా... ప్రస్తుతం వైసీపీ బలం 39గా ఉంది. కడపలో మార్చి 27న జెడ్పీ చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో, వైసీపీ వర్గం క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. ప్రస్తుతానికి తమ వర్గంలో ఉన్న కార్పొరేటర్లను, జెడ్పీమెంబర్లను కాపాడుకోవడంపై దృష్టినిలిపింది. వారిలో కొందరిని ఊటీకి, మరికొందరిని బెంగళూరుకు తరలించినట్టు తెలుస్తోంది. పలువురు కుటుంబ సమేతంగా తరలి వెళ్లినట్టు సమాచారం.

## చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు

షహీద్ దివస్.. నేడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల అమర త్యాగాలకు దేశం గర్విస్తోంది. భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన ఆ ముగ్గురు వీరులను నాటి వలస పాలకులు అన్యాయంగా ఉరికంబం ఎక్కించారు. చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. ఉరిని కూడా ఆనందంగా స్వీకరించి బలిదానం చేసిన రోజు మార్చి 23. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా జరుపుకుంటున్నాం. ఆ ముగ్గురూ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలన అంతంకావాలని పరాయి పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధులు, చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారు. 1931 మార్చి 23న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ హుస్సైన్‌వాలా ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరికంబానికి బలిచ్చారు. భరతమాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడ్ని షహీద్ భగత్‌సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్‌సింగ్ చిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తనకు వివాహం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయం తెలుసుకున్న భగత్, ఆ ప్రయత్నాన్ని మానుకోమని ఉత్తరం రాసిపెట్టి ఢిల్లీకి చేరారు. దైనిక్ అర్జున్, ప్రతాప్ లాంటి పత్రికల్లో కొంతకాలం పనిచేసిన భగత్‌సింగ్‌కు ఆ సమయంలోనే గణేశ్ విద్యార్థి, బటుకేశ్వరదత్ లాంటి విప్లవకారుల సహచర్యం లభించింది. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధించగలదని భావించిన భగత్‌సింగ్ 'నౌ జవాన్ భారత్ సభ'ను 1924లో స్థాపించారు. భగత్‌సింగ్, సుఖదేవ్, భగవతీచరణ్‌లు ఆ సమయంలో తమ రక్తంతో ప్రమాణపత్రంపై సంతకం చేశారు. అప్పుడే కాన్పూర్‌లో వరదలు రావడంతో, సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న భగత్‌సింగ్‌కు చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిచయం ఏర్పడింది. తరువాతి కాలంలో వారు ప్రాణస్నేహితులుగా మారారు. నౌ జవాన్ భారత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి అరాజకవాదం, సామ్యవాదాలకు ఆకర్షితుడయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకడుగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చారు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహారదీక్షను చేపట్టడం ద్వారా భగత్‌సింగ్ అఖండ భారతావని మద్దతును కూడగట్టుకున్నాడు. పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ అధికారి స్కాట్స్ హత్యకు భగత్‌సింగ్ వేసిన పథకం విఫలమైంది. స్కాట్స్ అనుకుని మరో ఎస్ఐ సాండర్స్‌ను హత్య చేశారు. 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్ హాల్‌లో పొగ బాంబు విసరడంతో భగత్‌సింగ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తమ స్వాతంత్ర్య కాంక్షను తెలియజేయడానికే బాంబు వేశాం తప్ప, ఎవరినీ హత్య చేయడానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. భగత్‌సింగ్‌తో పాటు సుఖదేవ్, రాజ్‌గురులు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. పార్లమెంట్ హాల్లో మనుషులు లేని ప్రదేశంలో బాంబు విసిరి భారతీయుల మనోగతాన్ని తెలియజేయాలన్నదే ఈ వీరుల ప్రధానోద్దేశం. అయితే దీన్ని మాత్రం తీవ్రంగా పరిగణించిన బ్రిటిష్ ప్రభుత్వం విచారణ త్వరగా పూర్తిచేసి ఉరిశిక్షను అమలు చేసింది. తన కొడుకును కేసు నుంచి బయటపడేయడానికి భగత్‌సింగ్ తండ్రి చాలా ప్రయత్నించారు. అయితే తండ్రి ప్రయత్నాలను వారించిన భగత్‌సింగ్ దాని వల్ల ప్రయోజనం ఉండదని ఖండితంగా చెప్పాడు. మమ్మల్ని విడిచిపెట్టే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనిపై దొంగ సాక్ష్యాలను సృష్టించి విచారణను వేగంగా పూర్తిచేయడానికి ఏర్పాటు చేస్తుందంటూ తెల్లదొరల అంతరంగాన్ని ముందే పసిగట్టి తండ్రికి తెలియజేశారు భగత్‌సింగ్. అనుకున్నట్టుగానే ఈ ముగ్గురు వీరుల్ని బ్రిటిష్ ప్రభుత్వం దోషులుగా నిర్ధారించి ఉరికంబం ఎక్కించింది. మార్చి 23న సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 గంటలకు విప్లవ వీరులను ఉరి తీశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరితాడును ముద్దాడి, ప్రాణత్యాగం చేశారు. నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరి శిక్ష అమలు చేయకూడదు. అందుకే వారి మృతదేహాలను జైలు వెనుక గోడలు పగులగొట్టి రహస్యంగా తీసుకెళ్లి సట్లెజ్ నది

# రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

మొదటి పేజీ తరువాయి



### ప్రభుత్వం తరఫున మజ్జిగ

ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి... వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని అన్నారు. మార్కెట్లు, బస్‌స్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరఫున మజ్జిగ అందించామని... ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటి తొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది అధికారులు గ్రహించి, ఆ మేరకు ప్రభుత్వ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

### పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు... వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అటు, మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని... తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారినపడకుండా చూడాలన్నారు.

# ఏపీ ఉద్యోగులకు పండుగలాంటి వార్త

మొదటి పేజీ తరువాయి

మొత్తం రూ. 6 వేల 200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు.

### విశాఖలో ఐపీఎల్ క్రికెట్ సమరం

### రూ. 6,200 కోట్లు విడుదల..

కాగా రాష్ట్రంలోని ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు చెల్లించాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల ఖాతాల్లో సోమవారం నిధులు జమ అవుతున్నాయి. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది.




కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించిన సంగతి తెలిసిందే.

### ఏపీ జేఏసీ నేతల హర్షం..

ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బకాయిలకు సంబంధించి రూ.6,200 కోట్లు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలివ్వడంపై ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరుమలలో ఈ రూల్స్ పాటించాల్సిందే..
# టీటీడీ సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి



35.24 ఎకరాలతో పాటు 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం..ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. సైన్స్ సిటీకి టీటీడీ కేటాయించిన 20 ఎకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. టీటీడీ ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు ఆఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు.. కేబినెట్ కూర్పుపై కసరత్తు

మొదటి పేజీ తరువాయి



ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు. సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు. మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది. ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది. వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# కొన్నిసాహిత్యంతో బతికిన క్షణాలు


కాసిని రూకల సంపాదనకు, ఆకలి శత్రువును మచ్చిక చేసుకొనేందుకు బ్రతుకు కట్టుకొయ్యకు బందీలమే అందరం. అరుదుగా అది వదులయే అవకాశం వస్తుంది. అప్పుడప్పుడు ప్రయాణాల రూపంలో. నిత్యజీవన సంగ్రా మంలో ఒక ఆటవిడుపు ప్రయాణం. బంధిత తూనీగను 'ఎగిరిపో' అని అగ్గిపెట్టె తెరిచిన అద్భుతం. ఇటీవల అలా వచ్చిన అవకాశం సాహిత్య అకాడమీ వారి ఆహ్వానం. మార్చిలో 7 నుంచి 12 వరకు జరిగే 'సాహిత్యోత్సవ్'లో పాల్గొనమని వచ్చిన పిలుపుతో మబ్బుల రాదారిపై పయనించి ఢిల్లీలోని సాహిత్య అకాడమీ కార్యాలయం ఆవరణలో అడుగుపెట్టాను. అడుగుపెట్టానో లేదో పుస్త కాల చిత్రాలతో ఏర్పాటు చేసిన అపురూపమైన స్వాగతద్వారాలు. అన్ని భాషల అక్షరాలను ఒకేచోట కొలువు తీర్చిన డిజైన్లు. కళ్ళెత్తి చూస్తే కనకాభిషేకాలు అన్నట్లు గోడల మీద కనిపించే వివిధ భాషల రచయితలు, కవుల ఫోటోలు. ఓ పక్కన కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న రచయితలు. సాహిత్యంలో కథ, నవల, వ్యాసం, విమర్శ, ఎన్ని ప్రక్రియలున్నా కవిత్వం ఎక్కువగా భావోద్వేగాల ప్రవాహం. అందుకే దానికి ఆకర్షణ అధికం. ఈ ఆరు రోజుల సమావేశంలో మొత్తం 24 కవి సమ్మేళనాలు నిర్వహించారు. బహుభాషా కవి సమ్మేళనాలు, దళిత కవి సమ్మేళనం, అస్మిత, నారీ చేతన మొదలైన మహిళల కవి సమ్మేళనాలు ఈశాన్య, దక్షిణ భాషా కవి సమ్మేళనం శ్రోతల కవిత్వ దాహాన్ని తీర్చాయి. 11న కావేరీ సంభాగరలో ఎన్. కిరణ్ కుమార్ సింగ్ అధ్యక్షతన 'టేస్ట్ సౌండ్' కవి సమ్మేళనంలో సిద్ధార్థ శంకర్ కలిత (అస్సామీ), రగకి బాక్ (కాశీ), టి.కె. సంతోష్ కుమార్ (మలయాళం), తిరు ప్రసాద్ (నేపాలీ), అక్షత రాజ్ (తుళు)లతో పాటు నేను 'ఈ దేహం ఎవరిది', 'కూరగాయలమ్మాయి', 'వంటింటి సూర్యోదయాలు' ఈ మూడు కవితలూ చదివాను. వీటిని కల్లూరి శ్యామల అనువదించారు. ఈ ఆరు రోజుల కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి శ్రీయుతులు ఖాదర్ మొహియుద్దీన్, ముకుంద రామారావు, రెంటాల జయదేవ్, ఎ. కృష్ణారావు, వేంపల్లి షరీఫ్, పి. జ్యోతి, తోట సుభాషిణి, ఓల్గా, రాగిళ్ళ రమేష్, స్వర్ణ కిలారి, పెండ్యాల గాయత్రి, కోడూరి విజయకుమార్, కొలకలూరి ఇనాక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలన్నీ ఒకేసారి వేరు వేరు చోట్ల జరగడం వలన అన్నీ వినటం కుదరలేదు. ఈ సాహిత్య కార్యక్రమంలో 'కథా సంధి', 'రచ యితతో ముఖాముఖి', 'సంవత్సర లెక్చర్' ఈవెంట్స్ జరిగాయి. ముఖ్యంగా ఎనిమిదో తారీకున సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీతలకు సన్మాన కార్యక్రమం కూడా జరిగింది. ఈ సంవత్సరం విమర్శకు పెనుగొండ లక్ష్మీనారాయణ గారు బహుమతి గ్రహీత. చివరిరోజు ప్రఖ్యాత బెంగాలీ కవి సుబోధ్ సర్కార్‌తో ముఖాముఖి చాలా అద్భుతమైన కార్యక్రమం. లెక్కకు మించి పుస్తకాలు రాసిన సుబోధ్ సర్కార్ తన ప్రసంగంలో ఎన్నో ఆసక్తికర విషయాలు చెప్పారు. బాల్యంలో ఒకసారి టికెట్ లేకుండానే రైలు ఎక్కారట. టీసీ వచ్చి పట్టుకొని ఫైన్ కట్టమంటే డబ్బులు లేవని చెప్తే పోలీస్ స్టేషన్‌కి తీసుకు వెళ్లారట. "నా దగ్గర టికెట్ లేదు. నా బుర్రలో కవిత్వం ఉన్నది" అని కవితలు చదివారట. అప్పుడు పంపించేశారట. ఆయన రాసిన కవితా సంపుటి గురించి%-% ఇది చదివితే 30ఏళ్ళ భారత దేశ చరిత్ర తెలుస్తుందన్నారు. ఇటీవల జరిగిన మణిపూర్ సంఘటన గురించి "అని కవిత చదువుతున్నప్పుడు కన్నీటి నది ఐపోయింది మనసు. నేనూ కూడా మణిపూర్ సంఘటన మీద రాసిన 'ఖబడ్దార్' కవిత గుర్తుకు వచ్చింది. ఎంతో ప్రభావితం చేసిన ఆయన ముఖాముఖి విన్నాక%-% "మంచి కవిత్వమే ఉంది, రాజ్యమెందుకు" (సుకవితాయద్యస్తి రాజ్యేనకిమ్) అనే మాట గుర్తుకు వచ్చింది. టీ విరామ సమయాలలో అనేక భాషా కవులతో సంభాషణలు. తమిళ కవి రమేష్ మాటల సందర్భంలో తనకి కుప్పం యూనివర్సిటీ, బి. తిరుపతిరావు గారు తెలుసని చెప్పారు. తన కవితలను ఆ యూనివర్సిటీలో వారు అనువదించారని చెప్పారు. కన్నడ కవయిత్రి పూర్ణిమ, తమిళ కవయిత్రి అక్షతల స్నేహ సంభాషణలతో కవిత్వానికి ఎల్లలు లేవనిపించింది. ఈ సభలు చూడడానికి వచ్చిన మలయాళ కవి గణేష్ పుత్తూర్ తాను సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతనని, తెలుగు కవి రమేష్ కార్తీక్ తెలుసని చెప్పారు. ఈ రెండు రోజులు అందరూ కలిసి మాట్లాడుకోవడం, కలిసి సమయం గడపడం, ఒక సాహిత్య వాతావరణంలో జీవించడం... నిజంగా ఇవే కదా బ్రతికిన క్షణాలంటే అనిపించింది. నాకు ఈ అవకాశమిచ్చిన సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాస్ రావుగారికీ, ప్రసేన్ గారికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఊగి ఊగి దిగినా ఇంకా కాసేపటి వరకు ఊగుతూనే ఉంటుంది ఉయ్యాల. అలాగే ఢిల్లీ 'సాహిత్యోత్సవ్' నుంచి వచ్చి పది రోజులు దాటినా ఇంకా అక్కడే తారట్లాడుతున్న ఆత్మ. ఇంకా చెవుల్లో వినిపిస్తున్న కవి సమ్మేళనం కవితలు, ప్రసంగాల పరంపరలు.

# యవ్వనోత్సవం



జీవితంలో బాల్యం ఆటపాటల్లో శరవేగంగా గడచిపోతుంది. శరీరంలో శక్తులన్నీ ఉడిగిపోయినప్పుడు మీదపడే వార్ధక్యం కుంటినడకన సాగుతుంది. బాల్యంలో ఊహ తెలిసే దశకు వచ్చినప్పుడు త్వరగా యువకులుగా మారిపోవాలని కోరుకోవడం సహజం. నడివయసు కూడలికి వచ్చే సరికి యవ్వనం కొద్దిరోజుల్లోనే కరిగిపోతుందనే బెంగ మనసును పీడించడం కూడా అంతే సహజం. జీవితంలోని బాల్య వార్ధక్యాల మధ్య వచ్చే యవ్వనం ఒక కీలక దశ. అంతేకాదు, ఉత్పాదక దశ కూడా! బాల్య వార్ధక్య దశల్లో జీవనభారాన్ని మోసే శక్తి ఉండదు. ఒంట్లోని జవసత్వాలు ఉండే యవ్వనంలోనే జీవితాన్ని ఎంతోకొంత తీర్చిదిద్దుకోవడానికి కుదురుతుంది. జీవితంలో అందుబాటులో ఉన్న స్వేచ్ఛా సౌఖ్యాలను తనివితీరా అనుభవించడానికి వీలవుతుంది. యవ్వనాన్ని సార్థకం చేసుకోగలిగిన మనుషులు లోకంలో తక్కువగానే ఉంటారు. చాలామంది యవ్వనాన్ని నిరర్థకంగా గడిపేసి, వార్ధక్యంలో గడచిపోయిన రోజులను తలచుకుంటూ వగచి వలపోస్తారు. 'లడక్‌పన్ ఖేల్ మే ఖోయా/ జవానీ నీంద్‌భర్ సోయా/ బుఢాపా దేఖ్‌కర్ రోయా' అన్నాడు హిందీ సినీకవి శైలేంద్ర. బాల్యాన్ని ఆటపాటల్లో పోగొట్టుకుని, యవ్వనాన్ని ఒళ్లెరుగని నిద్రలో పోగొట్టుకుని, వార్ధక్యంలో వాటిని తలచుకుని రోదించే మనుషుల తీరును ఆయన మూడు ముక్కల్లో తేల్చేశాడు. ఇదే విషయాన్ని శంకరాచార్యుడు 'బాల స్తావ త్క్రీడాసక్తః తరుణ స్తావ త్తరుణీసక్తః/ వృద్ధ స్తావ చ్చింతాసక్తః పరమే బ్రహ్మణి కో2పి న సక్తః' అని ఏనాడో చెప్పాడు. బాల్య వార్ధక్యాలను ఎక్కువ కాలం కొనసాగించాలని ఎవరూ కోరుకోరు గాని, యవ్వనాన్ని వీలైనంతగా పొడిగించుకోవాలని, కుదిరితే గిదిరితే జీవితాంతం నిత్యయవ్వనులుగా కొనసాగాలని కోరుకోనివారు ఉండరు. నిత్యయవ్వనం మానవమాత్రులకు అసాధ్యమని అందరికీ తెలుసు. ఇది తీరే కోరిక కాదని తెలిసినా, కోరుకుంటారు. తీరని కోరికలను కూడా కోరుకోవడమే కదా మానవ స్వభావం. శుక్రాచార్యుడి శాపం వల్ల ముదిమి పొందిన యయాతి తన కొడుకు పురుడి ద్వారా పునఃయవ్వనం పొందాడు. సుకన్యను చేపట్టిన చ్యవనుడు అశ్వనీ దేవతల అనుగ్రహంతో పునఃయవ్వనం పొందాడు. జరా మరణాలను జయించి అమరులు కావడానికి దేవతలు అమృతం తాగారు. అమృతం కోసం దానవులతో కలసి క్షీరసాగర మథనం చేశారు. అమృతం దానవులకు దక్కకుండా ఉండటానికి శ్రీమహావిష్ణువు జగన్మోహిని అవతారం దాల్చి, దేవతలకు అమృతం పంచిపెట్టాడు. మన పురాణాల్లో ఉన్న ఈ గాథలు అందరికీ తెలిసినవే! ఇలాంటి గాథలు ప్రాచీన గ్రీకు పురాణాల్లోనూ ఉన్నాయి. గ్రీకుల యవ్వన దేవత హీబీ దేవతలకు 'ఆంబ్రోజా' అనే దివ్య ఫలహారాన్ని, 'నెక్టర్' అనే అమృతం వంటి పానీయాన్ని పంచిపెట్టిందట! 'ఆంబ్రోజా', 'నెక్టర్'ల మహిమ వల్లనే దేవతలు నిత్య యవ్వనులు కాగలిగారని గ్రీకు పురాణాల కథనం. 'జీవితం మధుశాల యవ్వనం రసలీల/ రేపటి మాటేల? నవ్వుకో ఈవేళ' అన్నారు వీటూరి. 'పాడు జీవితము యవ్వనము మూడునాళ్ల ముచ్చటలోయి/ అయ్యయ్యో నీదు పరుగులెచ్చుట కోయి' అన్నారు ఆరుద్ర. జీవితం క్షణభంగురం అని వేదాంతులు చెబుతారు. కోరికలు దుఃఖ హేతువులని, వాటిని జయించాలని ప్రవచనాలు చెబుతారు. ఎవరు ఎన్ని చెప్పినా, జీవితాన్ని ఆస్వాదించడానికి యవ్వనం ముఖ్య సాధనమనే ఎరుక కలిగినవారే ఏ క్షణానికి ఆ క్షణమే యవ్వనోద్ధృతితో జీవితాన్ని నిండుగా ఆస్వాదిస్తారు. వెర్రి వేదాంతుల మాటలను తలకెక్కించుకునే అర్భకులు క్షణభంగుర సిద్ధాంతం బుర్రలో బొంగరంలా గింగిరాలు తిరుగుతుంటే, యవ్వనాన్ని అనవసరంగా వృథా చేసుకుని, నిష్ప్రయోజకులుగా బతుకు చాలిస్తారు. పునఃయవ్వనం పొందినవాళ్లు మనకు పురాణాల్లోను, కాల్పనిక సాహిత్యంలోను తప్ప నిజజీవితంలో కనిపించరు. నిత్యయవ్వనం మానవాళి సామూహిక ఆకాంక్ష. దీనిని నెరవేర్చడానికే ఆధునిక వైద్య పరిశోధకులు కూడా శక్తివంచన లేకుండా పరిశోధనలు సాగిస్తున్నారు. వారి వైద్య పరిశోధనలు ఫలించినట్లయితే, పునఃయవ్వనం పొందడానికి జనాలు ఎగబడి మరీ పోటీలు పడతారు. పరిశోధనలు ప్రాథమిక దశలో ఉండగానే, కొందరు అపర కుబేరులు ఖర్చుకు వెనుకాడ కుండా తమ యవ్వనాన్ని పొడిగించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్న ఉదంతాలు అడపాదడపా కథనాలుగా వెలువడుతూనే ఉన్నాయి. యవ్వనం ఉడిగి వయసుమళ్లి వార్ధక్యం ముంచుకు రావడాన్ని సహజ పరిణామంగానే చాలా కాలంగా భావిస్తూ వస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటి వరకు వార్ధక్యాన్ని వ్యాధిగా గుర్తించ లేదు గాని, వార్ధక్యం కూడా ఒక వ్యాధేనని కొందరు వైద్యపరిశోధకుల వాదన. వార్ధక్యాన్ని నివారించి, వయసును వెనక్కు మళ్లించే దిశగా వైద్య పరిశోధనలు ఇటీవలి కాలంలో ముమ్మరంగా సాగుతున్నాయి. వయసును వెనక్కు మళ్లించడానికి అమృతం వంటిదేదీ అవసరం లేదని, అసలైన యవ్వన కీలకం మానవ దేహంలోనే ఉందని తాజాగా జపాన్‌లోని ఒసాకా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు గుర్తించారు. మానవ శరీరంలో ఒత్తిడికి లోనయ్యే కణాలకు 'ఏపీ2ఏ1' అనే ప్రొటీన్ సరఫరాను నిలిపివేసినట్లయితే, శరీరంలోని ప్రతి కణం పునఃయవ్వనాన్ని పొందగలుగుతుందని చెబుతున్నారు. 'ఏపీ2ఏ1' ప్రొటీన్‌ను నియంత్రించడానికి చేపట్టే చికిత్స పద్ధతులే పునఃయవ్వన చికిత్స పద్ధతులు కాగలవని అంటున్నారు. వారి ప్రయోగాలే గనుక ఫలిస్తే, ముందుండేది ముసళ్ల పండుగ కాదు, మానవాళికి అది యవ్వనోత్సవమే అవుతుంది.

# రంగంలోకి అంగడి చదువు!



పేదరికం కారణంగా కొంతమంది ఏపీ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయలేకపోయారన్న వార్తలు వస్తున్నాయి. మన పాలక వ్యవస్థ సిగ్గుతో తలదించుకోవలసిన పరిణామం ఇది. ఉన్న ఊళ్లో ఉపాధి లేక పొట్టకూటికోసం వెనుకబడిన ప్రాంతాల ప్రజలు వలసబాట పడుతున్నారు. చదువుకుంటున్న వారి పిల్లలు కూడా గత్యంతరం లేక తల్లిదండ్రులను అనుసరించవలసి వస్తున్నది. వారిలో పదో తరగతి చదివిన పిల్లలు కూడా ఉన్నారు. వలస కారణంగా వారు కీలకమైన పదో క్లాసు పరీక్షలకు దూరమయ్యారు. వారి భవిష్యత్తు గురించి వ్యవస్థ పట్టించు కోనట్టయితే డ్రాపవుట్లుగా మిగిలే అవకాశం ఉన్నది. వారి భావి జీవితం వలసకూలి టైటిల్‌తో ముడిపడే ప్రమాదం ఉన్నది. "ఒక్క మలినాశ్రు బిందువౌరిగినంత వరకు... ఈ సిగ్గులేని ముఖాన్ని చూపించలేను" అంటాడు కవి బాలగంగాధర తిలక్. నిజంగా ప్రజల ఆలనాపాలనా చూడవలసిన ఏపీ సర్కార్‌కు మాత్రం అటువంటి సెంటిమెంట్లేవీ లేవు. ఇప్పుడు ఒక్క కన్నీటి బొట్టు రాలడం కాదు. మూర్తీభవించిన కన్నీరు దారిపొడుగునా ప్రవహిస్తున్నది. "జగన్ సర్కార్ అమలు చేసిన 'అమ్మ ఒడి' పథకాన్ని కొనసాగించి ఉన్నట్లయితే మా పిల్లలు తప్పకుండా పదో తరగతి పరీక్ష రాసేవార"ని పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారు. నాణ్యమైన సార్వత్రిక విద్యను అమలు చేయడం కోసం జగన్ మోహన్ రెడ్డి ఎంతగా మేధామథనం జరిపి పథకాన్ని రూపొందించి ఉంటారో ఈ విషాద పరిణామాన్ని చూస్తే అర్థమవు తున్నది. మన దేశంలో విద్యాహక్కు చట్టం అమలులో ఉన్నది. అటు వంటి చట్టాన్ని అమలు చేయాలని భారత రాజ్యాంగం కూడా ఆదేశించింది. దురదృష్టవశాత్తు ఇది మొక్కుబడి తతంగంగా మారిందన్న సంగతి అందరికీ తెలిసిందే. బడికి వచ్చే పిల్లలకు అరకొర చదువు చెప్పడం ప్రభుత్వ స్కూళ్ల కర్తవ్యంగా మారి పోయింది. ఉద్దేశపూర్వకంగా తలెత్తిన ఈ ధోరణి ఫలితంగా తామరతంపరగా ప్రైవేట్ విద్యాసంస్థలు పట్టుకొచ్చాయి. స్తోమత ఉన్నవాళ్లంతా ప్రైవేట్ స్కూళ్లలో మెరుగైన విద్యను కొనుగోలు చేయడం, పేద పిల్లలు సర్కారు బడి చదువులతో పోటీలో నిలవలేకపోవడం... గత మూడు దశాబ్దాలుగా బాగా ఎక్కువైంది. ఈ ధోరణి పట్ల పలువురు ప్రగతిశీల సామాజిక వేత్తలు, మేధావులు అసహనాన్నీ, ఆందోళననూ వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఐక్యరాజ్య సమితి సైతం తన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్‌డీజీలు) పిల్లలందరికీ నాణ్యమైన విద్య ఉచితంగా సమానంగా అందుబాటులో ఉండాలని నాలుగో లక్ష్యంగా నిర్దేశించింది. మన్నికైన జీవన ప్రమాణాలతో మానవజాతి దీర్ఘకాలం పాటు ఈ భూగోళంపై మనుగడ సాగించాలంటే ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం అవసరమేనని మేధాప్రపంచం అభిప్రాయపడుతున్న సంగతి తెలిసిందే. కానీ పాలకుల్లో చిత్త శుద్ధి లేకపోవడం ఈ లక్ష్యాలకు ఆటంకంగా మారింది. ఉదార ప్రజాస్వామిక వ్యవస్థలు క్రమంగా 'ప్లుటానమీ' (సంపన్నులు శాసించే వ్యవస్థలు)లుగా పరివర్తనం చెందుతున్నాయని పలు వురు పొలిటకల్ ఎకనామిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన దశాబ్ద కాలానికి ఈ పదప్రయోగం వ్యాప్తిలోకి వచ్చింది. సంస్కరణలు ప్రారంభమైన తొలి దశాబ్దిలో క్రియాశీలకంగా ఉన్న రాజకీయ నాయకుల్లో చంద్రబాబు కూడా ఒకరు. ప్రజలకు ఏదీ ఉచితంగా ఇవ్వరాదనే వాదాన్ని ఆయన బలంగా వినిపించేవారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ డిమాండ్‌ను ఆయన ఎంత తీవ్రంగా వ్యతిరేకించేవారో చాలామందికి గుర్తుండే ఉంటుంది. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో అమలుచేసిన తర్వాత ఈ అంశానికి సర్వత్రా ఆమోదం లభించింది. అలాగే ప్రభుత్వ సేవలన్నింటికీ ప్రజలు యూజర్ ఛార్జీలు చెల్లించాలనే నియమం పెట్టింది కూడా చంద్రబాబే! మితిమీరిన ప్రైవేటీకరణ సూపర్ రిచ్ వర్గాన్ని సృష్టించడం, తిరిగి ఆ వర్గం మొత్తం ఆర్థిక %-% రాజకీయ వ్యవస్థలను ప్రభా వితం చేయడం ప్లుటానమీకి దారి తీస్తున్నది. ఇటువంటి వ్యవస్థల్లో సహజ వనరుల దగ్గ ర్నుంచి సర్వే సర్వత్రా ప్రైవేటీకరణే తారకమంత్రంగా పనిచేస్తుంది. విద్యారంగం ఇందుకు మినహాయింపేమీ కాదు. విభజిత రాష్ట్రానికి మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా 'విద్య ప్రభుత్వ బాధ్యత కాద'ని చంద్రబాబు వ్యాఖ్యానించిన సంగతిని గుర్తు చేసుకోవడం అవసరం. ఈ నేపథ్యాన్ని అర్థం చేసు కుంటేనే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ రంగంలో నిర్మించిన 17 మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని ఎందుకనుకుంటున్నారో అర్థమవుతుంది. అమరావతి కోసం అరవై వేల కోట్ల రూపాయల అప్పును ఆగమేఘాల మీద పుట్టించగలిగిన వ్యక్తి, తాను పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న 'తల్లికి వందనం' ఎందుకు అమలుచేయలేకపోయాడో అర్థమవుతుంది. ఈ పూర్వరంగం అర్థం కానట్లయితే ఆర్థిక వెసులుబాటు లేకనే అమలు చేయలేకపోయారనే మోసపు ప్రచారానికి తలూప వలసి వస్తుంది.

## మాకొద్దంటున్నా అలహాబాద్ హైకోర్టుకే యశ్వంత్ వర్మ..

# సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయం



ఢిల్లీ : అవినీతి మరక అంటుకుని దాని నుంచి ఎలా బయటపడాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మను.. అలహాబాద్ హైకోర్టుకే బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం మరోమారు నిర్ణయం తీసుకుంది. యశ్వంత్ వర్మ బదిలీ అంశానికి సంబంధించి గురువారం, సోమవారాల్లో ప్రత్యేకంగా రెండు సార్లు సమావేశమైన సుప్రీంకోర్టు కొలీజియం చివరకు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా పంపాలని నిర్ణయించింది. ఈ మేరకు సీజేఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం తీసుకున్న నిర్ణయాన్ని.. కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే యశ్వంత్ వర్మ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా వెళ్లాల్సి ఉంటుంది. అవినీతి ఆరోపణల అనంతరం ఏం జరుగుతుందా అని ఉత్కంఠ ఏర్పడింది. యశ్వంత్ యథావిధిగా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా కొనసాగుతారా.. లేక అలహాబాద్ హైకోర్టు వెళతారా అనే సందిగ్ధంలో ఉండగా సుప్రీంకోర్టు కొలీజియం ఎట్టకేలకు అలహాబాద్ హైకోర్టుకు పంపడానికే మొగ్గుచూపింది. ఢిల్లీ హైకోర్టులో యశ్వంత్ కు ఎటువంటి బాధత్యలు అప్పగించకపోవడంతోనే.. సుప్రీంకోర్టు కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే అలహాబాద్ హైకోర్టు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం తొలుత తీసుకున్న నిర్ణయంపై పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్.. దీనిపై తీవ్రంగా మండిపడింది. అవినీతి ఆరోపణలు ఉన్న యశ్వంత్ ను ఇక్కడకు ఎలా బదిలీ చేస్తారంటూ నేరుగా సీజేఐకే లేఖ రాసింది. ఆ ' చెత్త' మాకొద్దంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. అయితే బదిలీకి, అవినీతి అంశానికి ఎటువంటి సంబంధం లేదని సీజేఐ చెప్పుకొచ్చారు. యశ్వంత్ పై దర్యాప్తు జరుగుతుందంటూనే బదిలీని సమర్థించుకుంది. కాగా, ఇటీవల జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో భారీగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. దాని విలువ సుమారు రూ. 15 కోట్లు ఉంటుందని అంచనాలు కూడా వేశారు. ఒక న్యాయమూర్తి వద్ద అంత డబ్బు ఎలా వచ్చిందంటూ చర్చ మొదలైంది. అదే సమయంలో ఇది కచ్చితంగా అవినీతి చేసే కూడపెట్టిందని వాదన బలంగా వినిపించింది. ఈ నేపథ్యంలో యశ్వంత్ ను అలహాబాద్ హైకోర్టు బదిలీ చేయడం, ఆపై తమకు ఆ జడ్జి వద్దని అక్కడ నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడం జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టులోనే యశ్వంత్ కొనసాగుతారని భావించారు. కానీ అక్కడ ఆయన చేదు అనుభవం ఎదురుకావడంతో ఇప్పుడు అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయం తీసుకుంది. 2021 లో అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన యశ్వంత్.. మళ్లీ అక్కడికే వెళ్లడానికి దాదాపు రంగం సిద్ధం కావడంతో అలహాబాద్ హైకోర్టులో ఆయనకు ఏ పరిణామాలు ఎదురవుతాయో చూడాల్సిందే.

### సుప్రీంకోర్టులో పిల్..

యశ్వంత్ వర్మ ఇంట్లో వెలుగుచూసిన నోట్ల కట్టల వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశిస్తూ ప్రజా ప్రయోజన వాజ్యం(పిల్0 దాఖలైంది. ముందు భారీగా నోట్ల కట్టలు దొరికాయనే ఆరోపణలపై ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సుప్రీంకోర్టులో పలువురు న్యాయవాదులు పిల్ దాఖలు చేశారు.

# రక్తదానం మానవాళికి ఇచ్చే గొప్ప వరం- ప్రజా సాధికారిక ట్రస్ట్




తిరుపతి:: ప్రజా సాధికారిక ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర చిత్తూర్ వారి సహకారంతో సాహిద్ దివాస్ సందర్భంగా యువతలో త్యాగాల స్ఫూర్తిని నింపి దేశం కోసం మృత్యువు నీ ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా త్యాగాలను స్మరించుకుంటూ లిరక్తదాన కార్యక్రమంలి నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో శివయ్య బ్రదర్స్ అండ్ ఫ్రూట్ మర్చంట్స్ వారు శివయ్య ,రాజేష్ ,నరేష్ గారు మాట్లాడుతూ రక్తదానం మానవాళికి అత్యంత ముఖ్యమైన సామాజిక సేవ మరియు మానవుడిగా మిత్రుల ప్రాణాలు కాపాడడానికి రక్తదానం చేయాలని కోరారు అలాగే రక్తదాతలకు పండ్లు వితరణ చేయడం జరిగినది ప్రజా సాధికారిక ట్రస్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ రక్తదానం చేయడం అత్యుత్తమ సామాజిక సహాయం మరియు చిరునవ్వును దానం చేయడం అని తెలిపారు ప్రజా సాధికారిక ట్రస్ట్ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రక్త దాతలు మరియు ప్రజా సాధికారిక ట్రస్ట్ సభ్యులు నారాయణ, మహేష్ ,పూజ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు




# ఆర్డీఎస్ కుడికాలువకు మోక్షం ఎప్పుడు

## ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం చేపట్టలేని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగరెడ్డి లు రాజీనామా చేయాలి

### సాగునీటి సాధన సమితి డిమాండ్




ఎమ్మిగనూరు : సోమప్ప కూడలి నందు ఒక్కరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సాగునీటి సాధన సమితి కన్వీనర్లు టీచర్ నాగన్న, బీసీ బతకన్న లు మాట్లాడుతూ హక్కుగా ఉండే నికరజలాలు ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం చేపట్టి మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, ఎమ్మిగనూరు, గోనగండ్ల, సి బెలగల్, మండలాలకు సాగు, త్రాగునీరు అందించకుండా రైతులను కూలీలుగా మార్చి వలసలు వెళ్లేటట్లుగా ఎమ్మెల్యేలు పునుకుంటున్నారని, సిగ్గు శరం ఉంటే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాశ్వర్ రెడ్డి మరియు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి లు రాజీనామా చేయాలన్నారు, అసెంబ్లీలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడిన మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు, మీకే గనక ప్రజలు పక్షాన సానుభూతి అభివృద్ధి కోరుకుంటే అసెంబ్లీలో ఆర్డీఎస్ కుడికాలువ గురించి మాట్లాడి ప్రభుత్వం మెడలు వంచి ఆర్డీఎస్ కుడికాలువకు నిధులు కేటాయించి పనులు త్వరగా చేయించేటట్లు మాట్లాడి ఒకవేళ ప్రభుత్వం మీ ప్రతిపాదనలకు అంగీకరించకపోతే మీ పిలుపుమేరకు వేలాదిమందితో పాదయాత్రకు అయిన చేసి కేంద్రానికి ఇష్యూ తీసుకెళ్లి ఆర్డీఎస్ నిర్మాణం చేపట్టాలన్నారు, లేని పక్షంలో మీ ఇండ్లను ముట్టడిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘ నాయకులు, వామపక్ష పార్టీ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు వీరికి మద్దతు తెలిపారు.

# కె వి బి పురం మండలంలో 33 కేంద్రాల్లో 435 మంది తో ఉల్లాస్ పరీక్షలు నిర్వహణ...!!

## నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ ఉద్దేశం...!!

### వెలుగు ఏపీఎం పర్యవేక్షణలో మూడు నెలలుగా అక్షరాభ్యాస శిక్షణ



నేటి : కెవిబిపురం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండలంలో ఆదివారం 32 కేంద్రాలలో ఉల్లాస్ పరీక్షల నిర్వహణ జరిగింది. 435 మంది మూడు నెలలుగా అక్షరాభ్యాసం వెలుగు ఎపిఎం చంద్రకళ నేతృత్వంలో శిక్షణ పొంది ఆదివారం పరీక్షలు రాశారు. నిరక్షరాస్యతను రూపుమాపుట కొరకు ప్రభుత్వం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఉల్లాస్ పేరుతో ప్రవేశ పెట్టడం జరిగిందని ఎంపీడీవో రాధా రాణి శనివారం వెలుగు కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలిపారు అనంతరం ప్రశ్నాపత్రాలు ఉపాధ్యాయులకు అందించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు దీంతో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు ఉల్లాస పరీక్షలు జరిగింది. ప్రభుత్వం ఉల్లాస్ పేరుతో వయోజన విద్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ పరీక్షలు నిర్వహణ జరిగిందని ఏపిఎం చంద్రకళ తెలిపారు.



# డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ గా "పరెగెల భాస్కర్", వైస్ చైర్మన్ గా బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లు ఎన్నిక







కర్నూలు జిల్లా మార్చి 24: ఎమ్మిగనూరు టౌన్ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రతి ఏటా ఏప్రిల్ 14 న అత్యంత ప్రతిష్టాత్మకంగా వేలాది మందితో నిర్వహిస్తున్న... భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న, డా. బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలకు 2025- కమిటి కి చైర్మన్ గా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్.ఐ.సి) ఏ.ఓ. పరెగెల భాస్కర్, వైస్ చైర్మన్ గా బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లను ఎన్నుకున్నారు. ఆదివారం డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ యస్. దేవ సహాయం అధ్యక్షతన జరిగిన సమావేశంలో... 2025-డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ గా పరెగెల భాస్కర్, వైస్ చైర్మన్ గా బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లను ఉత్సవ కమిటీ సభ్యులుగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ డి.బాలయ్య, జి.ఆనంద్ చైతన్య, కదిరికోట ఆదెన్న, మాల ఉసేని, టీచర్ ఎరుకల క్రిష్ణ, సొగనూరు ఆనందరావు, యస్.రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కనకవీడు రాజు, టీచర్ ఆరెకంటి భాస్కర్, మాల రాజా రమేష్, గంజహళ్ళి మహాదేవ్, సుమాల అంతోని, రుద్రాక్షల దస్తగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2025 ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో... ఎమ్మిగనూరు మండల తహాశీల్దార్ కార్యాలయ ఆవరణం నందు వేలాది మందితో భారీ ఎత్తున డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ జయంతోత్సవ సభను మరియు భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు(75 ఏళ్ళు)నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు, దళిత నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి

## భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి




కర్నూలు జిల్లా నేటి రాయలసీమ న్యూస్, మార్చి 24: ఎమ్మిగనూర్ రాయలసీమ న్యూస్ లెనిన్ భవనం నందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు లిస్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని ఆదివారం నాడు స్థానిక సిపిఐ భవనం నందు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఉరుకుందు పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీనాయకులు ఉరుకుందు,ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్ మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి

# కూటమి ప్రభుత్వానికి మాలల సంపూర్ణ మద్దతు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పిడతల వెంకటస్వామి



కర్నూలు :నేటి రాయలసీమ న్యూస్, మార్చి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మాలల సంపూర్ణంగా మద్దతు ఉంటుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పిడతల వెంకటస్వామి తెలియజేశారు ఆదివారం కర్నూల్ టౌన్ బిర్లా కాంపౌండ్ జగదీష్ మాల్ లోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి డైరెక్షన్ లో జూపూడి ప్రభాకర్ హర్ష కుమార్ పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో మాలల జేఏసీ పేరుతో సభలు సమావేశాలు పెడుతూ మాలలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు భారత రాజ్యాంగం పట్ల మాలల పట్ల జూపూడి ప్రభాకర్ హర్ష కుమార్ కు చిత్తశుద్ధి ఉంటే వారు ఉన్న పార్టీలకు వెంటనే రాజీనామా చేసి మాలల పక్షాన మాట్లాడితే మంచిదన్నారు వారిద్దరూ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం మాలలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి దూరం చేయాలని చూస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు గత వైసిపి ప్రభుత్వ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాలలకు రావలసిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని గుర్తు చేశారు గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అక్రమ కేసులు వేధింపులు , బెదిరింపులతో రాష్ట్రంలో భయంకరమైన వాతావరణాన్ని సృష్టించారని మాలల మానాలకు ప్రాణాలకు భద్రత లేదన్నారు మాలలపట్ల మాల మహిళల పట్ల దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు జరిగాయని అప్పుడు జూపూడి ప్రభాకర్ హర్ష కుమార్ ఇద్దరూ ఎక్కడున్నారని ప్రశ్నించారు రెండు తెలుగు రాష్ట్రాలలో మాలలకు రావలసిన న్యాయబద్ధమైన రిజర్వేషన్ పథకాల కొరకు మాలల హక్కుల కోసం త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ని భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసి మాలలకు రావలసిన రిజర్వేషన్ హక్కుల కోసం మాట్లాడుతామన్నారు కూటమి ప్రభుత్వం పైన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై ఉప ముఖ్యమంత్రి కొన్నిదేల పవన్ కళ్యాణ్ పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై మాలలకు నమ్మకం ఉందని మాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు మాలలను జేఏసీ పేరుతో మోసం చేయడం జూపూడి ప్రభాకర్ హర్ష కుమార్ ఇకముందు మానుకోవాలన్నారు వికలాంగులు వృద్ధులు వితంతువులు శ్రమజీవులు కార్మికులు విద్యార్థులు ఉద్యోగుల హక్కుల కొరకు కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాల మహానాడు రాష్ట్ర కమిటీ జాతీయ కమిటీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందన్నారు మాలమహానాడు కమిటీలను గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఏర్పాటు చేస్తామన్నారు త్వరలో మొదటి విడత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండో విడత తెలంగాణ రాష్ట్రంలో మాలల ఆత్మగౌరవ యాత్ర చేపడుతున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పిడతల వెంకటస్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో

# లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కు రిపబ్లిక్ ఆఫ్ ఇరాక్ నుంచి గౌరవ డాక్టరేట్ ప్రధానం.



కర్నూలు :మార్చి 24: రిపబ్లిక్ ఆఫ్ ఇరాక్ దేశానికి చెందిన విక్టోరియా యూనివర్సిటీ ఆఫ్ కల్చర్ అండ్ వరల్డ్ పీస్ విశ్వవిద్యాలయం నుంచి నేడు జరిగిన అంతర్జాల అంతర్జాతీయ సమావేశంలో సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ ను విక్టోరియా యూనివర్సిటీ చాన్సిలర్ డాక్టర్ ముస్తఫా డిసౌకి నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కు అందజేశారు .గత 35 సంవత్సరాల నుంచి చేస్తున్న సామాజిక ,సాంస్కృతిక సేవా కార్యక్రమాల కు గుర్తింపుగా 2024వ సంవత్సరానికి గాను ఈ గౌరవ డాక్టరేట్ ప్రధాన చేసినట్టు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.

# ఆలూరు ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన

## టిడిపి యువ నాయకుడు బేలగం టి కురువ హనుమప్ప.




ఆలూరు మార్చి 24: ఆలూరు మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ మహబూబ్ బాషా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు. ఆలూరు మండలం టిడిపి యువ నాయకుడు బెలగంటి కురువ హనుమప్ప మాట్లాడుతూ మండలంలోని పలు విషయాలపై ఎస్సై తో చర్చించామని, ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావున అక్రమ కర్ణాటక మద్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రతిస్పందించిన ఎస్సై ఖచ్చితంగా ఆలూరు మండలంలో అక్రమ కర్ణాటక మద్యాన్ని అరికట్టతామని అలాగే సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్సై తెలిపారని హనుమప్ప తెలిపారు.

# స్మశాన వాటికలో బోరుకు మోటారు ట్యాంకు ఏర్పాటుచేసిన సర్పంచ్ అరుణ దేవి



ఆలూరు మార్చి 24: ఆలూరు పట్టణంలో వీరశైవ లింగాయతి స్మశానవాటికలో అంతిమ యాత్రలకు ,చిన్నకర్మ చేయడనికి వచ్చినవారికి,పితృదేవతలత పూజించే అక్కడికి వచ్చి పూజ కార్యక్రమాలు నిర్వహించే వారికి, మరియు గంగి పూజకు వచ్చినవారికి అక్కడ నీటి సమస్య ఉందని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్, ఆలూరు పట్టణం సర్పంచ్ ఎన్. అరుణాదేవి అక్కడ భోరుబావి నిర్మించి మోటర్ను ఎర్పాటుచెసి అలానే ట్యాంక్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. లింగాయతులు సర్పంచ్ అరుణాదేవి, బెంగళూరు కిషోర్ ను అభినందించారు.

# విద్యుత్ కాంట్రాక్టర్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి





కడప : మార్చి 24: విద్యుత్ ఎస్పీడీసీఎల్ ఆఫీస్ తిరుపతికి వద విద్యుత్ కాంట్రాక్టర్ కార్మికులు తమ దీర్ఘకాలం గా అపరిస్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కుమార్ అధ్యక్షతన రిలే నిరాహారదీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి గారు ప్రారంభించారు. ఈ నిరాహార దీక్ష లకు మద్దతుగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుదర్శన్ రెడ్డి హాజరై సమస్యలు వెంటనే పరిష్కరించాలని ధర్నా సందర్భంగా కోరారు. కాంటాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. అలాగే కడప సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసరెడ్డి నిరాహార దీక్షల సందర్భంగా మాట్లాడుతూ, డిస్కం పరిధిలోని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ డిస్కం అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ , వాచ్మెన్ నుండి షిఫ్ట్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారందరికీ పాత వేతనాలు చెల్లించాలని అలాగే ఏప్రిల్ 20 22 నుండి వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగించాలని యూనియన్ నాయకులు నిర్ణయించారు. కాంటాక్ట్ కార్మిక సమస్యల పైన చీఫ్ జనరల్ మేనేజర్ కి హెచ్ ఆర్ డి కి వినతి పత్రం సమర్పించారు

# ముసలమడు గు స్మశాన భూమి ఆక్రమణపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి




నంద్యాల :మార్చి 24: నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ముసలమడుగు గ్రామంలో గల సర్వేనెంబర్ 679 /ఐ1 లోని మాలల స్మశాన వాటిక భూమిని పరిరక్షించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన తెలియజేసి, తదనంతరం కలెక్టర్ రాజకుమారి కి వినతిపత్రం అందజేసినట్లు జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి సొగరాజు మునెయ్య మాల తెలిపారు. సొగరాజు మునెయ్య మాట్లాడుతూ తాము మరియు ముసలమడుగు గ్రామ ప్రజలతో కలిసి చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించి ఆత్మకూరు ఆర్డీఓ చే విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఆహారం, మందులతో క్షయ వ్యాధి నయం :- డా" ఆదినాగేష్



మార్చి 24: పత్తికొండ :- సరైన పోషకాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నయం అవుతుందని డా" ఆదినాగేష్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని సిహెచ్సి యూనిట్ కార్యాలయంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా" ఆదినాగేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటు వ్యాధి అని, ఇది ట్యూబర్ క్లోసిస్ మస్కిటో బాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. తరచూ దగ్గు రావడం, రాత్రి పూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, తరచూ జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ వ్యాధి ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా నయం అవుతుందని ఆయన తెలిపారు. సమీకృత సంక్షేమ హాస్టల్ వార్డెన్ నాగరాజు ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో చక్రాల రోడ్డు వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో డా" వెంకటేష్, డా" సత్యనారాయణ మూర్తి, యూనిట్ సిబ్బంది ఈరన్న, జీవిత, మమత, సురేష్, మల్లిక, లక్ష్మీనాయక్, బాషా, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ కూలీలకు పెండింగ్
# వేతనాలు వెంటనే చెల్లించాలి
### - భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ
### -మండల కన్వీనర్ పెరుమాళ్ళ చంద్రుడు



మహానంది : మహానంది మండలం లో పనిచేసే ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ లో వున్న వేతనాలు వెంటనే చెల్లించాలని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ పార్టీ మహానంది మండల కన్వీనర్ పెరుమాళ్ళ చంద్రుడు డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకం కింద ప్రతి ఒక్కరికి పని కల్పించాలని పనిచేసే చోట సరైన వసతులు కల్పించాలని ఈ పథకాన్ని అమలుపరిచారు అయితే కొన్నిచోట్ల సరైన వసతులు కల్పించడం లో అధికారులు విఫలమైయ్యారని వారు ఆరోపించారు పండుగ నాడు కూడా పాస్టేనా అన్నట్లుగా శివరాత్రి మరియు ఉగాది కూడా వేతనాలు పడుతాయో లేదో పస్తులు ఉండలేక అప్పుల పాలు అవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకానైనా అధికారులు కూలీలకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు

# శ్రీసిటీ-కెలాగ్స్ వితరణ..
## ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతుల కల్పన




శ్రీసిటీ, : పిల్లలకు చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యం అని గుర్తించిన శ్రీసిటీ ఫౌండేషన్, స్థానిక పరిశ్రమలు సహకారంతో పరిసర ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద పలు క్రీడా వసతుల కల్పనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇటీవల శ్రీసిటీ పరిధిలోని మాదనపాలెం, ఇరుగుళం జడ్పి హైస్కూళ్లు, రామచంద్రపురం, గొల్లవారిపాలెం, వానెల్లూరు ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా క్రీడా వసతులను కెలాగ్స్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసింది. కార్పొరేట్ సామాజిక భాధ్యత చర్యల్లో భాగంగా సుమారు 8 లక్షలు వెచ్చించి, చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, జారుడుబండ, తిరుగుడు బల్ల (మెర్రిగో), సీ-స వంటి ఇతర పలు ఆట వస్తువులను అమర్చారు. క్రీడా వసతుల ఏర్పాటు కావడం పట్ల ఆయా పాఠశాలల సిబ్బంది మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మరదవాడ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను
## సందర్శించిన జిల్లా టాస్క్ ఫోర్స్ వైద్య బృందం.



వరదయ్యపాలెం, : వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మరదవాడ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సోమవారం తిరుపతి జిల్లా మెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.మొదట ఆరోగ్య కేంద్రం లోని రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బంది, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే గర్భవతులకు, బాలింతలకు,కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వివరించడం జరిగింది.ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, జననీసురక్ష యోజన,తదితర ఆరోగ్య పథకాల గురించి వివరించారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య తనిఖీ బృందం (మెడికల్ టాస్క్ ఫోర్స్ అధికారి) డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా గణాంక అధికారి నాగేంద్ర,జిల్లా కార్యక్రమ అధికారి ప్రకాష్,హెల్త్ సూపర్వైజర్ నరేష్,వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ ద్వైత,సామాజిక ఆరోగ్య అధికారి మధుసూదన్,ఆరోగ్య పర్యవేక్షకురాలు జయలక్ష్మి,ఎంఎల్హెచ్పిలు,గ్రామ ఆరోగ్యకార్యదర్శులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హొళగుంద మండల ఎస్సైగా దిలీప్ కుమార్



ఆలూరు నేటి రాయలసీమ న్యూస్, మార్చి 24: ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా దిలీప్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, సమాజ సేవకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానని, మండల ప్రజలు సహకరించాలని ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా.
### (రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ డి.నాగజ్యోతి ముఖ్యఅతిథి)



ఆత్మకూరు :ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఆత్మకూర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ డి నాగజ్యోతి ప్రగతి హై స్కూల్ నందు ముఖ్య అతిథిగా, రాఘవ స్కూల్ కరెస్పాండెంట్ , సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య పాల్గొన్నారు డి నాగజ్యోతి ఆర్డిఓ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి మరియు మేరీబా సిబ్బందికి స్కూల్ సిబ్బందికి విద్యార్థినీ విద్యార్థులకు క్షయ వ్యాధిపై ఆరోగ్య అవగాహన కల్పించారు. అదేవిధంగా డాక్టర్ రాబర్ట్ కాక్ ఫోటోకు పూలమాలను వేసి సత్కరించారు. అదేవిధంగా క్షయ వ్యాధి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేరీబా రాజు మరియు సిబ్బంది. ప్రగతి హై స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ రాయుడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాబట్ కాక్ ఫోటోకు పూలమాలవేసి





సత్కరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌకత్ డాక్టర్ కవిత డాక్టర్ నాగరాజు సీనియర్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య,రవికుమార్ ల్యాబ్ టెక్నీషియన్లు సుజాత రమేష్ నవీన్ ప్రసాద్, ఐ సి టి సి ప్రసాద్ , జేబీబుల్లా. మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు. కొత్తపల్లి నందు డాక్టర్ దీప నాగవేణి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జమలుద్దీన్,ఆరోగ్య పర్యవేక్షకులు గుర్రప్ప, జీవ కరుణాకరమ్మ, సీనియర్ అసిస్టెంట్ శేషయ్య,ఫార్మసీ ఆఫీసర్ విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో మొదటి ఉచిత సిలిండర్ కోసం
## ఈ నెలాఖరులోగా బుక్ చేసుకోవాలి.



ఏపీలో దీపం-2 పథకంలో ఇప్పటి వరకు ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ఒక్కసారిగా కూడా బుక్ చేసుకోనివారు ఈ నెలాఖరులోగా చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ సూచించారు. లేదంటే మూడు ఉచిత సిలిండర్లలో.. ఒకటి కోల్పోతారని స్పష్టం చేశారు. ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్ ప్రారంభమవుతుందని ఆయన వివరించారు.

# కోడుమూరు లో ఎస్సీ హాస్టల్ విద్యార్థులపై
# జరిగిన దాడిపై తగిన చర్యలు తీసుకోవాలి .

### - జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కి వినతిపత్రం.



కర్నూలు : కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ప్రీ మెట్రిక్ హాస్టల్ నందు పదవ తరగతి చదువుతున్న కర్నూల్ కు చెందిన మహేష్ అనే పదవ తరగతి విద్యార్థి తోటి ఏడు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులపై వారం క్రితం విచక్షణ రహితంగా దాడి చేయడం పట్ల బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. విద్యార్థులను ఇలా విచక్షణారహితంగా కొట్టడానికి గల కారణాలు ఏవైనప్పటికీ సంబంధిత బాధిత విద్యార్థుల తరపున బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కలెక్టర్ కి మనవి చేయునది ఏమనగా సంబంధిత ఘటనపై జిల్లా అధికారి చేత విచారణ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్లో వసతి పొందుతున్నటువంటి విద్యార్థుల రక్షణ బాధ్యతను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించే విధంగా, ఆయా హాస్టల్లో సంబంధిత అధికారులు రాత్రి పూట నిద్ర చేసే విధంగా జిల్లా కలెక్టర్ గా తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము. కర్నూలు షరీఫ్ నగర్ కు చెందిన మహేష్ అనే పదవ తరగతి విద్యార్థి ప్రస్తుతం అక్కడే హాస్టల్ అడ్మిషన్ లేకుండా పాలకుర్తి కి చెందిన స్థానిక నాయకుల సిఫార్సుతో హాస్టల్ లోనే వసతి పొందుతూ తోటి విద్యార్థుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నాడనీ, వేష భాషలు మిగతా విద్యార్థుల కన్నా భిన్నంగా ఉంటాయని తెలిసింది. అయితే గత వారం 7, 8 వ తరగతి చదువుతున్నటువంటి తోటి విద్యార్థులు తన మాట వినడం లేదని ఆ విద్యార్థుల పై విచక్షణ రహితంగా బెల్టుతో కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. సంబంధిత హాస్టల్ కు ఇన్చార్జి వార్డెన్ గా వ్యవహరిస్తున్న రాముడు కి ఈ విషయం చెబితే మీ గొంతు కోస్తానని మహేష్ బాధిత విద్యార్థులను బెదిరించాడని తెలిసింది. అయితే ఈ విషయం నిన్నటి రోజున అనగా 23/03/25 నాడు విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ సందర్శించినప్పుడు బయటికి తెలియడంతో కొందరు విద్యార్థులు మహేష్ అనే విద్యార్థిని సంఘటనపై ఆరా తీసిన తదనంతరం స్థానిక నాయకుల సహకారంతో మహేష్ అనే విద్యార్థిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తోటి విద్యార్థులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. జరిగిన సంఘటనకు సంబంధించిన టువంటి వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో విషయం బయటకు తెలిసింది. సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై మరియు జిల్లా సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై నియంతృత్వం వహిస్తూ ఇలాంటి సంఘటనలు గతంలోనూ జరిగినప్పటికీ సమస్యలను బయటకు రాకుండా చేస్తున్నటువంటి జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిసి యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కె. అశోక్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. వివరణ: ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ నవ్య హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయం మానవునికి ఆరోగ్యం




పత్తికొండ :- ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మానవునికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల ఇన్చార్జి మల్లికార్జున తెలిపారు. సోమవారం పత్తికొండ మండలం దేవనబండ యూనిట్ గ్రామాలైన నలకదొడ్డి, చిన్నాహల్తి గ్రామాలలోని రైతులతో ప్రకృతి వ్యవసాయం పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై రైతులకు అవగాహన కల్పించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు తన పొలం లో ఎకరా సాగు చేయాలని, పొదుపు మహిళా సంఘాల ద్వారా ఇంటి దగ్గర పెల్లి తోటలు పెంచేవిధంగా రూపకల్పన చేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తన అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. విత్తన గుళికల తయారి విధానం, వాటి ఉపయోగాలు రైతులకు వివరించారు. వాల్ పోస్టర్స్, ప్లే కార్డ్స్ తొ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియంయంటి రంగాస్వామి, ఐసిఆర్పియస్ అదెప్ప, భులక్ష్మి, రీటా, మర్తమ్మ, విఏఏ లు ప్రయాంక, సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దికేర లొ 4, తుగ్గలి లొ 13 మంది ఆఫ్సెంట్



తుగ్గలి, మద్దికేర :- పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నాల్గవ రోజు తుగ్గలి మండలంలొ 13 మంది, మద్దికేర మండలంలో నలుగురు విద్యార్థులు ఆఫ్సెంట్ అయ్యారని మండల విధ్యాధికారులు మాలతి, రమావేంకటేశ్వర్లు గౌడ్ లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రం లొ 190 మంది విద్యార్థినీవిధ్యార్థులకు గాను 185 మంది హాజరై 5 మంది విద్యార్థులు ఆఫ్సెంట్ అయ్యారని , నోవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కేంద్రం లొ 96 మంది రెగ్యులర్ విద్యార్థినీవిధ్యార్థులకు గాను 94 మంది విద్యార్థులు హాజరై ఇద్దరు ఆఫ్సెంట్ అయ్యారని , ఆర్యస్ పెండేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలొ 167 మంది రెగ్యులర్ విద్యార్థినీవిధ్యార్థులకు గాను 163 మంది విద్యార్థులు హాజరై 4 మంది విద్యార్థులు ఆఫ్సెంట్ అయ్యారని , జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలొ 164 మంది రెగ్యులర్ విద్యార్థినీవిధ్యార్థులకు గాను 162 మంది హాజరై ఇద్దరు ఆఫ్సెంట్ అయ్యారని , వారు తెలిపారు. మొత్తం 617 మంది విద్యార్థినీవిధ్యార్థులకు గాను 605 మంది విద్యార్థినీవిధ్యార్థులు హాజరై, 13 మంది విద్యార్థినీవిధ్యార్థులు ఆఫ్సెంట్ అయ్యారని వారు తెలిపారు. మద్దికేర మండలంలొ :- మండలకేంద్రమైన మద్దికేర బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లొ 222 మంది, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లొ 180 మంది విద్యార్థినీవిధ్యార్థులలొ నలుగురు ఆఫ్సెంట్ అయ్యారని మండల విధ్యాధికారి రంగస్వామి తెలిపారు. విద్యార్థినీవిధ్యార్థులు హాల్ టికెట్, పరీక్షలు వ్రాయడానికి అవసరమైన సమాగ్రితొ సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొని, ఎలాంటి ఒత్తిడికీ గురికాకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని వారు తెలిపారు.

## పలువురు బాధితులకు సీఎం
## రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీచేసిన
### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



సత్యవేడు మార్చి 24: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.సోమవారం సత్యవేడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన టిడిపి నేతలు కలిసి 10 బాధితులకు 12 లక్షల 56 వేల రూపాయలు సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఇందులో భాగంగా సత్యవేడు మండలంలో బాధితులు చంద్రకు1,95,999 రూపాయలు,శివకు 53,333,ఈశ్వరయ్యకు 51,512, నాగయ్యకు1,97,819,నారాయణవనం మండలంలో టీ.కే. దొరైరాజుకు 30,000,మలర్ కోడికి 1,55,138,వరదయ్యపాలెం మండలంలో మారెయ్యకు 1,00,000,అరుణకు2,00,000, బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో మురళినాయుడుకు 189523,కేవిబి పురం మండలంలోఎన్.గౌతమికు 83,314 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ బాధితులను అన్ని విధాల ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు ఉంటారన్నారు.పేద వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను దసలవారీగా అమలు చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,టిడిపి మాజీ మండలాధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,వరదయ్యపాలెం టిడిపి మండలాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి,ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సభ్యుడు హేమభూషణం,టిడిపి నాయకులు మురళి( కోళ్ల చిన్న)శశిమోహన్ నాయుడు,జడేరిబాబు,నారాయణ,రమణ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారం



వరదయ్య పాలెం : విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదు సదస్సులో భాగంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవా ఆశీర్వాదం మరియు నాగలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ గారు వరదయ్యపాలెం మండలం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం సంత వేలూరు సబ్ స్టేషన్ లో జరిగిన సభలో గ్రామ ప్రజలు మరియు రైతులు హాజరయ్యి ప్రధాన సమస్యలు త్వరలో సత్వరం పరిష్కారం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా అంబూరు కలతూరు మరదవాడ కువ్వా కొల్లి సంత వేలూరు సాధన వారి పాలెం ఇసుక పాలెం గ్రామాలకు త్రీఫేస్ 24 అవర్స్ బ్రేకర్ సంత వేలూరు సబ్టేషన్ పరిధిలో చార్జ్ చేయడం జరిగింది ఇందులో భాగంగా కన్స్ట్రక్షన్ డి ఈ బాలాజీ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## వసతిగృహంలో విద్యార్థులకు భరోసా ఏదీ
### - వేల్పులగోపాల్



కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ వేల్పులగోపాల్ మాట్లాడుతూ కోడుమూరు నగరంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం నందు ఏడు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులపై రెండు రోజుల క్రితం విచక్షణ రహితంగా దాడి చేసిన పదవ తరగతి చదువుతున్న కర్నూలు శరణ్ నగర్ కు చెందిన మహేష్ అనే విద్యార్థి వసతి గృహం నందు అడ్మిషన్ లేకున్నాను కొందరి నాయకుల సిఫార్సుతో వసతి గృహం నందు వుంటు తోటి విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తుంటాడని వేష భాషలు మిగతా విద్యార్థుల కన్నా భిన్నంగా ఉంటాయని తోటి విద్యార్థులు తన మాట వినడం లేదని ఆ విద్యార్థుల పై విచక్షణారహితంగా బెల్ట్ తో కొట్టడానికి గల కారణాలు ఏమైనప్పటికీ సంబంధిత బాధిత విద్యార్థులకు తల్లి దండ్రులకు భరోసా ఇచ్చి సంబంధిత ఘటనపై జిల్లా అధికారి చేత విచారణ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ వసతి గృహంలో వున్నటువంటి విద్యార్థుల రక్షణ బాధ్యతను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించే విధంగా, ఆయా వసతి గృహలలో సంబంధిత అధికారులు రాత్రి అక్కడే నిద్ర చేసే విధంగా జిల్లా కలెక్టర్ తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని ఇన్చార్జి వార్డెన్ గా వ్యవహరిస్తున్న రాముడు వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.

## టిడిపి కార్యాలయంలో
## ఘనంగా కెవి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు.




కర్నూలు : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా టిడిపి నాయకులు కెవి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులకు కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి నాగేశ్వరావు యాదవ్ రాష్ట్ర మాదిగ ఫెడరేషన్ డైరెక్టర్, దరూరు జేమ్స్, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు పి హనుమంతరావు చౌదరి పేతం కృష్ణుడు,భాస్కర్ రెడ్డి, విడిపోగు బజార్ అన్న పేరు రాజుపు, పుల్లయ్య, ఈరన్న ,మంజునాథ్, మొదలగువారు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ లొ చేరిన
## 60 మంది సిఐటియు అంగన్వాడీలు
### ఏఐటీయూసీ కండువా వేసిన కామ్రేడ్ రామచంద్రయ్య



పత్తికొండ :- సిఐటియు కి చెందిన 60 మంది అంగన్వాడీ యూనియన్ కార్యకర్తలు ఏఐటీయూసి యూనియన్ లోకి చేరినట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ రామచంద్రయ్య తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని చదువుల రామయ్యా భవన్ లో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ (అనుబంధం ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సిఐటియు అంగన్వాడి నాయకురాలు కాంతమ్మ, ఈరమ్మ ,చిట్టెమ్మ తిరుపతమ్మ లతో పాటు వారందరికి ఏఐటీయూసి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పై అవిశ్రాంతంగా నిరంతరం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి యూనియన్ లోకి చేరుతున్నారని తెలిపారు. పత్తికొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తుగ్గలి, పత్తికొండ సెక్టార్ లోని అంగన్వాడీలు ఏఐటియుసి యూనియన్ లోకి చేరి అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం పోరాటాం చేయాలని రామచంద్రయ్య పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల పైన నిరంతరం పోరాడుతూ బడ్జెట్ లొ ఐసిడిఎస్ కు నిధులు కేటాయింపుల పైన, ఆశాస్త్రీయమైన అసంబద్ధమైన లేనిపోని యాప్ లపైన, అధికారులు, రాజకీయ నాయకుల వేధింపుల పైన అంగన్వాడీల సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నెట్టేకంటయ్య, రంగన్న, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబిరసూల్, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న, సిపిఐ పత్తికొండ మండల కార్యదర్శి రాజా సాహెబ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా గౌరవ అధ్యక్షుడు మాదన్న, ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షుడు రాజప్ప , జయలక్ష్మి సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అసంబద్ధ వక్ఫ్ బోర్డ్ బిల్లును ఓడించాలి



ఆదోని : దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్లో ఓడించాలని ముఖ్యమంత్రులు చంద్రబాబు మరియు నితీష్ కుమార్ లను డిమాండ్ చేసిన ఆదోని ముస్లిం జే. ఏ. సి.అధ్యక్షులు, యం.హెచ్. పి.యస్. రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్. ఈ సందర్భంగా ఆదోనిలో ఆదోని సబ్ కలెక్టర్ గౌరవనీయులు మౌర్య భరద్వాజ్ కి ముస్లిం జే. ఏ. సి.వివిధ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రజా సంఘాల పెద్దలు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అధ్యక్షులు నూర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ అక్రమ బిల్లుతో ముస్లిం ధార్మిక సంస్థల స్థలాలను లాక్కొని బిజెపి ప్రభుత్వం బడా బాబులు కట్టబెట్టాలని కుట్ర చేస్తుందన్నారు, ఇదే జరిగితే దేశం మొత్తం మీద ప్రతిరోజు అశాంతి నెలకొనే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.లిఈ వక్ఫ్ సవరణ బిల్లును ఆపగలిగే శక్తి దేశం మొత్తం మీద ఇద్దరికే ఉంది అది ఒకరు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరొకరు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లి అని, వీరు మంచి నిర్ణయం తీసుకుని దేశ భవిష్యత్తును, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని నూర్ అహ్మద్ కోరారు. అదేవిధంగా మతపెద్దలు ఖాలిద్ నిజామి మాట్లాడుతూ ముస్లింల ప్రార్థన స్థలాలు వాటి పవిత్రతను కేంద్ర ప్రభుత్వం గౌరవంగా చూడాలని హితవు పలికారు. ఈ బిల్లును తొలగించే వరకు పోరాడుతామని పాల్గొన్న ముస్లిం ప్రతినిధులు, మత పెద్దలు, విద్యావంతులు,వ్యాపారస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జే. ఏ. సి.కో కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నూర్, ముస్లిం మత పెద్దలు ఖాలిద్ నిజామి ఖలీఫా, జుమ్మా మసీదు ఖతీబ్ జునైద్ హాష్మి,, రెండవ ఖాజీ తాహెర్ మిస్బాహీ, సయ్యద్ నవాజ్ సాహెబ్, న్యాయవాదులు సద్దాం, వసీమ్, యస్.డి. పి. ఐ. ఆదోని కోకన్వీనర్ సద్దాం,మానవ హక్కుల సంఘం నాయకులు ఖాదర్, జేఏసీ నాయకులు ఫారుఖ్,ఇర్షాద్,గౌస్ ఖాన్, నాసిర్, సోషల్ వర్కర్లు మన్సూర్ టీం, నూర్, వైసిపి కౌన్సిలర్ హాజీ,నాయకులు అబుబక్కర్, యాసీన్, బి.యస్.పి. ఆదోని అధ్యక్షులు ఫయాజ్, ముస్లిం యువత పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా కెవి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు.



కర్నూలు : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా టిడిపి నాయకులు కెవి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులకు కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి నాగేశ్వరావు యాదవ్ రాష్ట్ర మాదిగ ఫెడరేషన్ డైరెక్టర్, దరూరు జేమ్స్, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు పి హనుమంతరావు చౌదరి పేతం కృష్ణుడు,భాస్కర్ రెడ్డి, విడిపోగు బజార్ అన్న పేరు రాజుపు, పుల్లయ్య, ఈరన్న ,మంజునాథ్,మొదలగువారు పాల్గొన్నారు.

# కే వి బి పురం లో పదవ తరగతి గణితం పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డీభార్...!!

## ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీతో చిట్టాలతో దొరికిన విద్యార్థులు...!!

## ఏపీ మోడల్ స్కూల్, రాగిగుంట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు డి బార్.





కేవీబీ పురం : 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న వేళ సోమవారం గణితం పరీక్షల్లో కేవీబీ పురం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఒకరు, రాగిగుంట జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఒకరు ఇద్దరు చిట్టాలతో దొరకడంతో ఇరువురు విద్యార్థులను డిబార్ చేశారు. ప్రస్తుతం కేవీబీ పురం మండలంలో మూడు సెంటర్లలో 477 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంది. ముందుగా అంజూరు సెంటర్లో ఫ్లయింగ్ స్క్వాడ్ విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షలకు హాజరు పరిచారు అనంతరం కె వి బి పురం జడ్పీ హైస్కూల్ చేరుకొని తనిఖీ చేయడంతో ఇద్దరు విద్యార్థులుచిట్టాలతో దొరికారు.

# కెవిబిపురం మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏ పీ ఓ గా నంద్యాల భాస్కరయ్య బాధ్యతలు స్వీకరణ



కేవీబీ పురం కేవీబీ పురం మండలం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ఏ పీ ఓ గా నంద్యాల భాస్కరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం బదిలీ ప్రక్రియ చేపట్టిన నేపథ్యంలోద్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ కేవీబీ పురం మండలానికి ఉపాధి హామీ సిబ్బందిని నియమించారు. ఇందులో భాగంగా దొరవారి సత్రం ఏపీఓగా విధుల్లో ఉన్న భాస్కరయ్యను కె వి బి పురం మండల ఏపీవోగా నియమించారు. దీంతో సోమవారం బాధ్యతలు స్వీకరించిన నూతన ఏపీఓ నంద్యాల భాస్కరయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో సిబ్బంది సహకారంతో ఫీల్డ్ అసిస్టెంట్ల సహకారంతో ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించుటకు కృషి చేస్తానన్నారు అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు పని జరిగే చోట వేసవి దృశ్య వసతులు కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా కేవీబీ పురం మండలం ఉపాధి హామీ జేఈ గా భాస్కరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెళ్లకూరు మండలంలో విధుల్లో ఉండి బదిలీ ప్రక్రియలో భాగంగా కేవీబీ పురం మండలానికి బదిలీపై వచ్చారు. టెక్నికల్ అసిస్టెంట్ గా ఎస్ మనోహర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈయన ఏర్పేడు లో పనిచేస్తూ బదిలీపై వచ్చారు అదేవిధంగా మరొక టెక్నికల్ అసిస్టెంట్ గా యోగరాజు బాధ్యతలు స్వీకరించారు ఈయన పిచ్చాటూరు మండలంలో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ గా ఇనయతుల్ల కూడా ఏర్పేడులో బాధితులు నిర్వహిస్తూ బదిలీపై కే వి బి పురం మండలంలో నియమితులయ్యారు.

# దళితుల బాటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి- సిపిఎం!!

## తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా!!




పిచ్చాటూరు : పిచ్చాటూరు మండలం ఓబుల రాజు కండ్రిగ దళితులకు చెందిన బాటను ఆక్రమణ నుండీ తొలగించాలని సీపీయం పార్టీ ఆధ్వర్యంలో నాడు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్దన్ మాట్లాడుతూ, గోవర్ధనగిరి రెవిన్యూ లో సర్వేనెంబర్ 67, 68 లో ఓబుల రాజు కండ్రిగ దళితులు 48 మందికి ప్రభుత్వం పట్టాలిచ్చి బాట సౌకర్యం కూడా కల్పించిందని జనార్దన్ గుర్తు చేశారు. అయితే ఈ బాటను గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వైఎస్ఆర్పిపి పార్టీ లీడర్ బాలాజీ నాయుడు దౌర్జన్యంగా ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని ఆందోళన వెలుబుచ్చారు. ఈ విషయమై రెవెన్యూ సదస్సులో అర్జీ ఇవ్వగా సర్వే అధికారులు సర్వే చేసి బాట ఆక్రమణకు గురైందని నిర్ధారించి ఫెన్సింగ్ ను మార్చుకోవాలని బాలాజీ నాయుడుకు సూచించినప్పటికీ అతను లెక్కబెట్టలేదని జనార్దన్ తెలిపారు. సర్వే చేసి నెల దాటుతున్న దళితులకు బాట సౌకర్యం కల్పించలేదని విమర్శించారు. ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ సుబ్రహ్మణ్యం కు, ఎస్సై వెంకటేష్ కు ఇచ్చారు. తాసిల్దార్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆక్రమణ తొలగిస్తామని హామీ ఇచ్చారు. పిచ్చాటూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల ద్వారా రిపోర్టు తీసుకుని ఆక్రమణలను తొలగిస్తామని దళితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కేవీబీ పురం పిచ్చాటూరు నారాయణవనం మండలాల ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు. పిచ్చటూరు మండల నాయకులు రామచంద్రారెడ్డి మాతయ్య బాబు సుబ్బమ్మ కన్నమ్మ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# విద్యుత్ షాక్తో యువకుడు మృతి



విడపనకల్ మండలం : పాల్తూరులో సోమవారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుంకన్న (23) అనే యువకుడు విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు. కుళాయికి నీళ్లు రాకపోవడంతో విద్యుత్ మోటార్ ఆన్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కుకు గురై కుప్పకూలి కిందపడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఉరవకొండ ఆసుపత్రిని తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

# ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్ల పనులు 100 శాతం పూర్తి.

## (జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా)

నంద్యాల, :ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా ప్రారంభించిన రోడ్ల నిర్మాణ పనులు వంద శాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి



ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.




రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆర్ అండ్ బీ రోడ్లకు ఉన్న పాట్ హెూల్స్ ను జిల్లాలో వంద శాతం పూర్తి చేయడం, అదే విధంగా పంచాయతీ రోడ్లకు సంబంధించి స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సిసి రోడ్లను 96 శాతం పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని ఇందుకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశించిన 75 లక్షల పని దినాల లక్ష్యంలో ఇప్పటి వరకు 73 లక్షల పని దినాలు కల్పించామని... పెండింగ్లో ఉన్న లక్ష్యాన్ని అధిగమించి ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంట నీటి కుంటలు, పర్కులేషన్ ట్యాంక్స్, ఫిష్ ట్యాంక్స్ తదితర వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోగా మస్టర్ మొత్తాన్ని వంద శాతం పూర్తి అప్డేట్ చేసి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి4 సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. అదే విధంగా జిఓఎంఎస్.37 ప్రకారం నియోజకవర్గ ప్లాన్ ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రీవెన్స్ కు వచ్చే వారి దరఖాస్తులను మండల స్థాయిలోనే పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లాలోని పట్టణాలలో ఉన్న ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్ళు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పి4 సర్వేకు సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శ్రీశైలంలో జరగు ఉగాది ఉత్సవాలకు సంబంధించి పెద్ద ఎత్తున కర్ణాటక నుండి ప్రజలు వస్తున్న సందర్భంగా మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ, ఆత్మకూరు ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కోవెలకుంట్ల, దొర్నిపాడు, గోస్పాడు మండలాల్లో పంట నష్టం అంచనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

## - కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైమ్ :ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించినారు ... కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 94 ఫిర్యాదులు వచ్చాయి.**



క్రిష్ణ వర్మ పొదుపు సంఘంలో రూ. 8 లక్షలు తీసుకొన్నాము. ప్రతి నెల కంతులు కట్టించుకున్నారు. పొదుపు సంఘంలోని లీడర్లైన సభ్యులు బ్యాంకు కు డబ్బులు కట్టకుండా మోసం చేశారని బ్యాంకు నుండి నోటిసులు వచ్చాయని కర్నూలు, నిర్మల్ నగర్ కు చెందిన పల్లవి, రషీద, విజయలక్ష్మీ మరియు ఇతర సభ్యలు ఫిర్యాదు చేశారు. నా పెద్ద కుమారుడు ఇల్లురాసి ఇవ్వాలని, ఇంటి, కుళాయి పన్నులు కట్టకుండా ఇంటి పట్టాలు తీసుకెళ్ళి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, కోత్తపేటకు చెందిన సుంకులమ్మ ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కర్నూలు కు చెందిన సూర్య మాధవరావు రూ. 6 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , వెంకటరమణకాలనీకి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. వాటర్ ప్లాంట్ ఫిట్టింగ్ చేస్తానని చెప్పి ఒక లక్ష రూపాయలు తీసుకొని కర్నూలు కు చెందిన వారిష వాటర్ టెక్ మున్నా మోసం చేశాడని కర్నూలు , మద్దూర్ నగర్ కు చెందిన రామ్ మూర్తి ఫిర్యాదు చేశారు. కోడుమూరు వెంకటగిరిలో ఉన్న రెండున్నర ఎకరాల పొలాన్ని రంగమ్మ డబ్బులు తీసుకుని అమ్మినది. మనవడు గిడ్డయ్య అడ్డుపడి ఆమె ను రిజిష్టర్ చేయనియవ్వ కుండా మోసం చేస్తున్నాడని కర్నూలు కు చెందిన అంజనమ్మఫిర్యాదు చేశారు పట్టాబిరామయ్య కుటుంబఅవసరాల కోసం డబ్బులు తీసుకోని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు , సంతోషనగర్ కు చెందిన రహీంబీ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ లొ చేరిన 60 మంది సిఐటియు అంగన్వాడీలు

## ఏఐటీయూసీ కండువా వేసిన కామ్రేడ్ రామచంద్రయ్య




పత్తికొండ :- సిఐటియు కి చెందిన 60 మంది అంగన్వాడీ యూనియన్ కార్యకర్తలు ఏఐటీయూసి యూనియన్ లోకి చేరినట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ రామచంద్రయ్య తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని చదువుల రామయ్యా భవన్ లో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ (అనుబంధం ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




లలితమ్మ, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సిఐటియు అంగన్వాడి నాయకురాలు కాంతమ్మ, ఈరమ్మ ,చిట్టెమ్మ తిరుపతమ్మ లతో పాటు వారందరికి ఏఐటియూసి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్బంగా లలితమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పై అవిశ్రాంతంగా నిరంతరం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి యూనియన్ లోకి చేరుతున్నారని తెలిపారు.

**పత్తికొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తుగ్గలి, పత్తికొండ సెక్టార్ లోని అంగన్వాడీలు**

ఏఐటియుసి యూనియన్ లోకి చేరి అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం పోరాటాం చేయాలని రామచంద్రయ్య పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల పైన నిరంతరం పోరాడుతూ బడ్జెట్ లొ ఐసిడిఎస్ కు నిధులు కేటాయింపుల పైన, ఆశాస్త్రీయమైన అసంబద్దమైన లేనిపోని యాప్ లపైన, అధికారులు, రాజకీయ నాయకుల వేధింపుల పైన అంగన్వాడీల సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నెట్టేకంటయ్య, రంగన్న, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబిరసూల్, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న, సిపిఐ పత్తికొండ మండల కార్యదర్శి రాజా సాహెబ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా గౌరవ అధ్యక్షుడు మాదన్న, ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షుడు రాజప్ప , జయలక్ష్మి సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాంజీ లాల్ సుమన్ మాట్లాడినప్పుడు ఆ తల్లి గర్భం కూడా ఇబ్బంది



కాన్పూర్ : సెంట్రల్ అప్ బుందెల్ఖండ్ రాష్ట్ర అధ్యక్షుడికి గొప్ప రిసెప్షన్ ఉంది వేలాది మంది అధికారులలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్పీ ఎంపి రామ్లాల్ చెప్పారు రాంపూర్ వద్ద జరిగిన క్షత్రియ మహాసమ్మేలన్ వద్ద జరిగిన వేలాది మంది ప్రజలలో తన ప్రసంగంలో క్షత్రియ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కున్ మనోజ్ సింగ్ భడోరియా మాట్లాడుతూ, ఎస్పీ ఎంపి రాంజీ లాల్ సుమన్ గొప్ప వ్యక్తుల గురించి ఎస్పీ ఎంపి రాంజీ లాల్ సుమన్ మాట్లాడినప్పుడు ఆ తల్లి గర్భం కూడా ఇబ్బంది పడ్డారని చెప్పారు. మిస్టర్ భడోరియా ఎస్పీ ఎంపి రాంజీ లాల్ రావన్ లాల్ అని పిలిచారు మరియు అతని తల్లిదండ్రులు ఎస్పీ ఎంపీకి లార్డ్ రామ్ పేరిట ఎంతో ఆనందంతో పేరు పెట్టారని, అయితే ఇది రామ్లాల్ కాదని, రావన్ లాల్ అని తన వ్యతిరేక మరియు గొప్ప వ్యక్తులను అవమానించడానికి ఇది చూపిస్తుంది. సమావేశానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు కున్వర్ మనోజ్ భడోరియాను 51 కిలోల దండలు ధరించి, మెమెంటోతో షాజహన్పూర్ అధికారులు స్వాగతించారు. జాతీయ సీనియర్ జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర సింగ్ రాజు సంఘీభావంతో నొక్కిచెప్పారు, ఈ రోజు అఖిల భారతదేశం క్షత్రియ మహాసభ దేశంలోని వివిధ ప్రాంతాలలో సమాజాన్ని చురుకుగా మేల్కొల్పుతున్నారని అన్నారు. యువతలో క్షత్రియ మహాసభపై పెరుగుతున్న విశ్వాసం త్వరలోనే కొత్త భారతదేశం నిర్మించబడుతుందని చూపిస్తుంది, ఇక్కడ హిందుత్వ మాత్రమే కదిలిపోతారు. అదే రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భడోరియా మహిళలను పెద్ద సంఖ్యలో చేర్చడం మరియు వారి భాగస్వామ్యాన్ని పెంచడం గురించి మాట్లాడారు. కాన్పూర్ నుండి వచ్చిన మండల్ అధ్యక్షుడు మహేంద్ర తోమర్ మాట్లాడుతూ, క్షత్రియ సమాజం పౌరాణిక కాలం నుండి మాతృభూమి విలువను పెంచింది. మాతృభూమి నవ్వి, మాతృభూమిని చూసి నవ్వినప్పుడు భారతదేశం యొక్క ధైర్య కుమారులు మాతృభూమిని చూసి నవ్వారు. జాతీయ ఉపాధ్యక్షుడు వీరేంద్ర సింగ్ రాత్ ఈ కార్యక్రమానికి చేరుకున్నారు

# సుందరీకరణ మరియు కాలువలతో సహా వివిధ పనుల పూజ



కాన్పూర్ : కౌన్సిలర్ చేసిన సుందరీకరణ మరియు కాలువలతో సహా వివిధ పనుల పూజ. ఈ ప్రాంతంలోని ప్రతి సమస్యను మేము తొలగిస్తాము. ఇది ఒక చిరస్మరణీయమైన పని అవుతుంది. నౌబస్తా వెస్ట్ వార్డ్ 65లోని దామోదర్ నగర్ ప్రాంతంలో కౌన్సిలర్ యోగేంద్ర శర్మ వృద్ధులతో కలిసి పూజలు చేశారు. కౌన్సిలర్ యోగేంద్ర శర్మ డ్రెయిన్లు మరియు స్లాబ్ల సుందరీకరణ మరియు ఇతర పనులకు పూజలు చేశారు. పూజ చేసిన తర్వాత, కౌన్సిలర్ యోగేంద్ర శర్మ అక్కడ ఉన్న స్థానిక ప్రజలకు తన వార్డు తన కుటుంబం అని, ప్రతి చిన్న పెద్ద సమస్య తన సమస్య అని హామీ ఇచ్చారు. అతని మొదటి కర్తవ్యం మొత్తం వార్డును అభివృద్ధి చేయడం మరియు ప్రతి సమస్యను తొలగించడం. శ్రీ శర్మ ప్రకారం, ఈ ప్రాంతంలోని అన్ని పార్కులను ఆయన మరియు మున్సిపల్ కార్పొరేషన్ అందంగా తీర్చిదిద్దుతున్నారు మరియు ప్రస్తుతం అనేక పార్కులను ఇప్పటికే ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు అప్పగించారు. దామోదర్ నగర్లో ఉన్న హనుమాన్ పార్క్ సుందరీకరణ, మహారాణా ప్రతాప్ పార్క్ నుండి దామోదర్ నగర్ ప్రాంతం వరకు డ్రెయిన్ల నిర్మాణం, స్లాబ్ల ఏర్పాటు కోసం ఈరోజు పూజలు జరిగాయి. ఈ సందర్భంగా, బిజెపి జిల్లా అధ్యక్షుడు శివరామ్ సింగ్ కౌన్సిలర్ యోగేంద్ర శర్మ చేస్తున్న పనిని ప్రశంసించారు మరియు అదే విధంగా ప్రజలకు అంకితభావంతో ఉండాలని కోరారు. పూజ సమయంలో యోగేంద్ర శర్మ వృద్ధులందరికీ పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానంగా సురేష్ బాజ్పాయ్, బిట్టు పరిహార్, రాజేష్ శుక్లా, రాజీవ్ గుప్తా, విజయ్ వర్మ, వికాస్ మల్హోత్రా, ఓం ప్రకాష్ దీక్షిత్, సంజీవ్ శర్మ, లాల్ కాంత్ ఓజా, దేవకాంత్ ఓజా మరియు పెద్ద సంఖ్యలో అధికారులు హాజరయ్యారు.

# కాలనీలో త్రాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు.

-రోడ్డుపై మాను అడ్డుగా వేస్తున్న కాలనీవాసులు.

-మున్సిపల్ సిబ్బందితో వాగ్వావాదం చేస్తున్న కాలనీవాసులు.

-కాలనీ వాసులతో మాట్లాడుతున్న మున్సిపల్కమిషనర్ ప్రమోద కుమార్.

తాగునీటికోసం రోడ్డెక్కిన కాలనీవాసులు.

-గంటపాటురోడ్డుపై నిరసన.

-మున్సిపల్ కమిషనర్హ్వామీతో విరమణ



ధర్మవరం, : తాగునీటికోసం కేతిరెడ్డికాలనీ ఎల్-4 కాలనీ వాసులు రోడ్డెక్కారు. పట్టణంలోని కేతిరెడ్డికాలనీ ఎల్-4 లో గత పది రోజులకు పైగా తాగునీరు సరఫరా కాలేదంటూ సోమవారం ఉదయం రోడ్డుపై నిరసన చేపట్టారు. తాగునీరు కాలేదని పలు మార్లు మున్సిపల్ డీఈకి విన్నవించామని, అయిన పట్టించుకోలేదని వారు ఆవేదనవ్యక్తం చేశారు. తాము ఉదయమే కూలి పనులకు వెళ్లామని తాగునీరు రాకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని, తాగునీటి కోసం పక్కకాలనీకి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. కాలనీలో కొన్ని ప్రాంతాలకు పైప్ లైన్ ఉందన్నారు. కూలీ పనులు వదిలేసి త్రాగునీటి కోసం పడిగాపులు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ నిరసన దాదాపు గంట పైగా జరగడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ నిరసన చేస్తున్న ప్రాంతానికి వచ్చి కాలనీవాసులతో మాట్లాడారు. సమస్యను అడిగి తెలుసుకున్నారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ..... పైప్ లైన్ పనులు చేస్తుండడం వల్ల సమస్య తలెత్తిందన్నారు. తాత్కాలికంగా టాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు నిరసన విరమించారు.

# ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అధికారులు సమగ్రంగా పంట నష్టం అంచనా వేయండి

అరటి రైతుల ఆత్మహత్యాయత్నం బాధాకరం

బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, : ఈదురుగాలులతో జిల్లాలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో ఈదురుగాలులతో అరటి, మొక్కజొన్న, దానిమ్మ, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అధికారిక సమాచారం మేరకే సుమారు రూ.35 కోట్లకు పైగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. యల్లనూరు, పుట్లూరు, పెద్దవడుగూరు, యాడికి, శింగనమల మండలాల పరిధిలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో నేలకొరగడం బాధాకరమన్నారు. ప్రాథమిక అంచనా మేరకే శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో సుమారు 1400 ఎకరాల్లో అరటి, బొప్పాయి, మామిడి పంట నష్టం జరిగిందన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే చేతికందాల్సిన పంట నేలనంటడంతో అన్నదాతల ఆవేదన అంతా ఇంతా కాదన్నారు. ఫిబ్రవరిలో అరటి టన్ను రూ.25 వేల వరకు ఉంటే ప్రస్తుతం పూర్తిగా ధరలు పడిపోయాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో పెట్టుబడులు కూడా దక్కే సూచనలు కనిపించడం లేదన్నారు. అధికార యంత్రాంగం అన్ని పంటలకు సంబంధించి సమగ్రంగా నష్టం అంచనా వేసి రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయి యల్లనూరు మండలం నీర్జంపల్లికి చెందిన అరటి రైతులు లక్ష్మినారాయణ, వెంగప్పలు ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని, ప్రభుత్వం రైతులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం.. తీరా అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పెట్టుబడి సాయం కూడా అందించలేదన్నారు. వైసీపీ హయాంలో ఉచిత పంటల బీమా పథకం ఎంతో మంది రైతాంగాన్ని ఆదుకుందని, కానీ చంద్రబాబు ఈ పథకానికి మంగళం పాడారని గుర్తు చేశారు. ఏదిఏమైనా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని కోరారు.

# రైతులకు మంత్రి భరోసా.... రైతులు ధైర్యంగా ఉండండి.

-పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది.

-నేల రాలిన అరటి తోటల పరిశీలన.

-బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ.

-మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.

ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలలోని, ఇందుకూరు, కొడవండ్లపల్లి, మర్తాడు, ఈదులపల్లి, దొరిగల్లు, కొండగట్టుపల్లి, కోటిరెడ్డిపల్లి, గ్రామాల్లో అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న రైతుల అరటి తోటలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సోమవారం పరిశీలించారు. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా రైతుల పండ్ల తోటలు దెబ్బతిన్నాయన్న సమాచారం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ వాటిని పరిశీలించి బాధిత రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ హరీష్ బాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మరియు అధికారులు సోమవారం ఉదయం గ్రామాలకు వెళ్లి పంట నష్టపోయిన ఇందుకూరు గడ్డం లోకనాథ్ రెడ్డి,ఎన్ శ్రీనివాసులు,రంగాపురం సురేంద్ర నాయుడు చిత్రవారిపల్లి బాబు వెంగముని రైతులతో కలిసి పంట నష్టాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భరోసాగా హరీష్ బాబు మాట్లాడుతూ..... బాధిత రైతులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్ని విధాల అండగా ఉన్నారని , సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సైతం ఆయన ఆదేశాలు ఇచ్చారని హరీష్ బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి, బిజెపి నాయకులు గడ్డం ఓబిరెడ్డి, కృష్ణమూర్తి, పోతుకుంట రాజు, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, చిన్న కోట్ల చంద్ర, భాస్కర్ నాయక్, పనింద్ర, ప్రసాద్ బాబు, ప్రభాకర్ లక్ష్మీనారాయణ ఈదులపల్లి కృష్ణారెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంచలనం పత్రిక ఆద్వర్యంలో చలివేంద్రము

ప్రారంభించిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారిని సిఐ.మంజుల గ్రామ సర్పంచ్ భాగ్యరత్న



కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర హంపయ్యసర్కిల్ ఎదురుగా ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంచలనం దినపత్రిక కోడుమూరు నియోజకవర్గ ప్రతినిధి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కోడుమూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిఐ.మంజుల, గ్రామ సర్పంచ్ భాగ్యరత్న ఇద్దరు కలిసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాగ్యరత్న, ఎక్సైజ్ శాఖ సిఐ.మంజుల మాట్లాడుతూ కోడుమూరు పట్టణ ప్రజల దాహం తీర్చడానికి ప్రజాసంచలనం దినపత్రిక వారు ఒక అడుగు ముందుకు వేసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని మా చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయం. జిల్లాలోనే పత్రికా రంగం వారు ఎవరు చలివేంద్రాన్ని ప్రారంభించలేదు. ఇక్కడ కోడుమూరు పట్టణంలో ప్రజా సంచలనం దినపత్రిక వారు రోడ్డుపై వెళ్తున్న బాటసారులకు, ప్రజల కొరకు ప్రత్యేకంగా చొరవ తీసుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మా చేత చలివేంద్రాన్ని ప్రారంభించినందుకు ఎన్నటికి నేను మరచిపోలేను. అంటూ గ్రామ సర్పంచ్ బాగ్యరత్న మాట తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాముడు, ప్రజా సంచలనం దినపత్రిక ఎడిటర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, రాయలసీమ జర్నలిస్ట్ ఫోరమ్ ఉపాధ్యక్షులు అబిద్ బాషా, గ్రామపంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్, గ్రామపంచాయతీ అధికారి సురేష్ , ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎస్సై, మరియు వారి సిబ్బంది, గ్రామపంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, టిడిపి పట్టణ అధ్యక్షుడు బిపి ఎల్లప్ప నాయుడు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గపూర్, వీరన్న, సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ రాష్ట్ర చేనేత అధ్యక్షుడు బుగుడె మాధవస్వామి,, బీసీ కాలనీ బుగుడె వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మెంబర్ సి.బి.మణీ, సి.బి.దానకర్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆంధ్రయ, కర్నూలు నుంచి వివిధ పత్రికల ఎడిటర్లు, ప్రతినిధులు, కోడుమూరు పట్టణంలో వివిధ పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమార్కులకు శిక్ష తప్పదు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

జిల్లాలోనూ బయటపడుతున్న వైసీపీ అక్రమాలు

చట్ట ప్రకారమే కేసులు నమోదు

తప్పు చేయకుంటే భయమెందుకు?

కాంగ్రెస్ వైపు జగన్ చూపు

రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత : మంత్రి సవిత



పెనుకొండ : జిల్లాకు సంబంధించి జగన్ ప్రభుత్వంలో జరిగిన స్కామ్ లు, భూ కబ్జాలు బయటకు వస్తున్నాయని, తప్పు చేసిన అక్రమార్కులందరూ చట్ట ప్రకారం శిక్షకు గురికాకతప్పదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాష్ట్రంలో వైసీపీ చీటీ చిరిగిపోయిందని, కాంగ్రెస్ వైపు జగన్ చూస్తున్నారని తెలిపారు. పట్టణంలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ కు మంత్రి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. జగన్ హయాంలో జరిగిన అక్రమాలు, స్కామ్ లు ఒక్కొక్కటిగా వస్తున్నాయనన్నారు. అక్రమాలకు పాల్పడిన వారందరూ చట్టపరంగా శిక్షకు గురికాతప్పదన్నారు. జిల్లాలోనూ భూ కబ్జాలు, స్కామ్ లు జరిగాయని, వాటిని వెలికితీసే పనిలో ప్రభుత్వం ఉందని అన్నారు. తప్పులు చేయకుంటే భయమెందుకని, అక్రమార్కులకు పాల్పడిన వారే భయపడతారని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన క్రషర్ లో తానే దొంగతనం చేసినట్లు తప్పుడు కేసు పెట్టిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో అక్రమాలకు, స్కామ్ లకు పాల్పడేవారిపైనే చట్టపరంగా దర్యాప్తు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నారన్నారని తెలిపారు.

## ఆడుదాం ఆంధ్రాలో భారీ అక్రమాలు

గత జగన్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రాలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని మంత్రి సవిత ఆరోపించారు. కొద్ది రోజులుగా ఆడుదాం ఆంధ్రాలో చోటు చేసుకున్న అవకతవకలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని మంత్రి తెలిపారు.

## కాంగ్రెస్ గేటు వైపు జగన్ చూపు

రాష్ట్రంలో వైసీపీ చీటీని ప్రజలు చింపేశారని, ఇదే విషయం జగన్ కు కూడా తెలుసని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. బెంగుళూరులో ఉంటూ వారానికి రెండ్రోజులు వచ్చి, హడావుడి చేసి వెళ్లిపోతున్నారన్నారు. తన పార్టీ క్లోజ్ అయిపోయిందన్న విషయం జగన్ అర్థమైందని, కాంగ్రెస్ లోకి పోవడానికి ఆ పార్టీ గేటు వైపు ఆశగా చూస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

## రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం

పెనుకొండలో మూడు జిమ్ లు ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుమతిచ్చారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భూమి చేసినట్లు తెలిపారు. ఆరోగ్యకర సమాజంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబునాయుడు నమ్మకమన్నారు. అందుకే రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో రాష్ట్రం తరపున క్రీడాకారులు రాణించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇటీవల ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ ఇందుకు ఉదాహరణ అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగానూ జిల్లాలో స్పోర్ట్స్ మీట్ లు నిర్వహించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి.

అకాల వర్షాలు తో నష్టపోయిన పంటల అంచనా

నివేదికలు త్వరితగతిన తయారు చేయాలి.

జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురర్, : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ ఏ.మాలోల,ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్,ఆనంద్,రామ్మోహన్ డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 419 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే శనివారం సాయంత్రం ఉమ్మడి అనంతపురం జిల్లా నందు అకాల వర్షాలు వడగళ్ల వానతో జిల్లాలో అనేక చోట్ల ఉద్యానవన పంటలు నష్టం వాటిల్లిందని ముఖ్యంగా చేతికొచ్చిన అరటి పంటను రైతులు కోల్పోవడం జరిగిందని ఈ విషయమై జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని, ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రివర్యులు అకాల వర్షాల వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతుల్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నదాతలు ఎవరు ఆందోళన చెందొద్దని రైతులకు భరోసా కల్పించడం జరిగిందని అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఉద్యానవన, వ్యవసాయ, సిరికల్చర్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అవసరమున్నచోట్ల సచివాలయ సిబ్బందిని, వీఆర్వోలను, అగ్రికల్చర్ అసిస్టెంట్లను తదితర సిబ్బందిని ఈ పనులకు ఉపయోగించుకోవాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని వారికి అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారిలో భరోసా కల్పించాలని అన్నారు. ఈకేవై సీ ప్రక్రియ లో బొమ్మన హల్లు,తాడిపత్రి,అనంతపురం, వజ్ర కరూర్, కనేకల్లు, రాయదుర్గం, బెలుగుప్ప వెనుకబడి ఉన్నాయని ఈ మండలాల వారు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి,డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు,సర్వే ఏడి రూప్ల నాయక్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ వినుతలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, : ప్రతివారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి లబ్దిదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన ప్రజల నుండి 227అర్జీలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జిల్లా నలు మూలలా నుంచి వచ్చిన ప్రజలనుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచి స్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు అన్ లైన్లో నమోదు, అక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం- 227 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు అన్ లైన్ లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.సోమవారం వచ్చిన అర్జీలు కొన్ని ఇలా ఉన్నాయి,1. పెనుగొండ మండలం, బోయపేటకు చెందిన బి సునీత నేను ఆశ వర్కర్ 2014 నుండి 2022 గా పని చేశాను. నా అనారోగ్య కారణాలవల్ల నేను డ్యూటీకి హాజరు కాలేదు. ప్రస్తుతం నేను ఆరోగ్యంగా ఉన్నాను. నాకు ఆశ వర్కర్ పోస్టు మంజూరు చేయవలసిందిగా వినతుల అందజేశారు.2. చిలమత్తూరు మండలం, టేకులోడు గ్రామానికి చెందిన జి ఆదెప్ప అను నేను గ్రామ పొలం సర్వే నంబర్ 115-14,115-7 రెండు ఎకరాల తొమ్మిది సెంట్లు భూమి ఉన్నది. నా తమ్ముడు నన్ను మోసం చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు నా భూమిని భూమిని రిజిస్ట్రేషన్ చేయిం చుకున్నాడు.తమ్ముడికి వన్ బి మంజూరు చేయకూడదని వినతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్ ఎల్ డి ఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్ పిడి స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పట్టాలపై రోడ్డు కెక్కిన సిపిఐ...

# ప్లంబర్స్ కు న్యాయం జరగాలి.

-నిరసన చేస్తున్న సీపీఐ నాయకులు

-తహసీల్దార్తో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

650-2సర్వేనెంబరులో అవినీతి అక్రమాలపై...

-కదిలిన బాదిత నూతనప్లంబర్స్ అసోషియేషన్

-సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వందలాదిగార్యాలీ, నిరసన

-పట్టాల పంపిణీ అంతా అక్రమాలే

-పూర్తిస్థాయిలో విచారించాం-తహసీల్దార్




ధర్మవరం, : ధర్మవరం పట్టణంలో పేదలకు ఇచ్చే పట్టాల పంపిణీలో ఎక్కడచూసిన అవినీతి అక్రమాలే కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్నాయి. 650-2 సర్వేనెంబరులో ఏకంగా యూనియన్ మాటున ముగ్గురు వ్యక్తులే కుటుం బసభ్యుల పేరుతోపట్టాలుపొందడం పట్టణంలో తీవ్ర చర్చనీయంశంగా మారింది. పేదలకు అందాల్సిన పట్టాలన్నీ కొందరికే పరిమితం కావడంతో బాధితులంతా ప్రజాసంఘాలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది. తాజాగా 650-2 సర్వేనెంబర్ లో అర్హులకు పట్టాలు తగ్గకపోవడంతో బాధితులంతా ఏకమై సిపిఐ వాటి అనుబంధ శాఖ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ, నిరసన చేపట్టారు. ఈ నిరసన గాంధీ నగర్ నుంచి ప్రారంభమై ఎన్టీఆర్, కళాజ్యోతి, కాలే సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, సిరికల్చర్ కార్యాలయం మీదుగా 650-2 సర్వేనెంబర్ స్థలాల వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీకి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింక చలపతి, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, ఏఐటియూ రమణ ఆధ్వర్యంలో ఈ ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం 1 గంట సమయంలో వేలాది మందితో ఈ నిరసన జరిగింది. ఎక్కడైతే అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయో ఆ ప్రాంతానికి ర్యాలీగా వెళ్లడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ నటరాజ్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నీకు తేల్చడమే కాకుండా అలసైన ప్లంబర్స్ కు న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుంచి కదిలేది లేదని భీష్మంచారు. దీంతో స్పందించిన తాసిల్దార్ 650-2 సర్వేనెంబర్ ఒకటో నెంబర్ లో 2024 ఫిబ్రవరి నెలలో పట్టాలు ఇచ్చారన్నారు. అయితే ఇందులో ఈ పట్టాలన్నీ హరిగా ఆ క్రమమని ప్రాథమికంగా తేల్చామన్నారు. రెవెన్యూ, నిబంధనల ప్రకారం నడుచుకోకపోవడమే కాకుండా ఒకటి, రెండు కుటుంబం సభ్యులకే పట్టాలని చేసుకున్నారని మా విచారణలో తేలింది. పట్టణ పరిధిలో ఒక సెంటు మాత్రమే ఇవ్వాలని నిబంధన ఉందని, వాటిని కూడా తుంగలో తొక్కి ఎవరికి అనుగుణంగా వారు ఒకటిన్నర నుంచి మూడు సెంట్లు వరకు ఒక పట్టా పొందారు. ఖాళీ స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకోవడం కూడా చట్టవేదమని ఆయన తేల్చేశారు. ఇందులో 76 మందికి పట్టాలు ఇవ్వగా 15% మంది ఇందులో అర్హులుగా ఉన్నారని మిగిలిన వారందరూ అనఅర్హులే అన్నారు. వీటిపై నివేదిక తయారుచేసి కలెక్టర్ కు నివేదిస్తామన్నారు. ఈ నివేదిక రాగానే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందులో ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ నిరసనను విరమించారు. అనంతరం సిపిఐ నాయకులు, జింక చలపతి మాట్లాడుతూ.... ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో విచారించి నిజమైన ప్లంబర్స్ కు న్యాయం జరిగేలా చూడాలని వారు అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు రమణ, సకల రాజా, శ్రీనివాసులు, చెన్నంపల్లి శీన, హరి, శ్రీధర్, నాగేంద్ర, ప్లంబర్స్ అసోసియేషన్ నాయకులు గోవిందరాజులు, లక్ష్మీనారాయణ, తాజ్, ఆంజనేయులు, మహిళా సమాఖ్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఆ రికార్డే టార్గెట్ : ఇషాన్ కిషన్



భవిష్యత్తులో రికార్డు స్కోర్‌ను టార్గెట్‌గా పెట్టుకొంటామని ఇషాన్ కిషన్ పేర్కొన్నాడు. అంతేకాదు.. బీసీసీఐ కాంట్రాక్టు తొలగింపుపై కూడా స్పందించాడు. తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ గత రికార్డును బద్దలు కొట్టాలని భావించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఈ విషయాన్ని సెంచరీ హీరో ఇషాన్ కిషన్ స్వయంగా వెల్లడించాడు. "మ్యాచ్ మధ్యలో వాటర్ బాటిల్‌తో ఒకరు మైదానంలోకి వచ్చారు. 'ఈసారి మనం రికార్డు స్కోర్ (287)ను దాటాలి' అని అన్నారు. వారు దానిని లక్ష్యంగా పెట్టుకొన్నారా..? ఇంకేమైనానా అన్న విషయం తెలియదు. కానీ, మనం ఏదైనా లక్ష్యాన్ని సాధించలేనప్పుడు.. దానికోసం మరోసారి ప్రయత్నం చేయాలనిపిస్తుంది. ఆ లక్ష్యాన్ని మేము రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సాధించలేదు. రానున్న రోజుల్లో మేం పుంజుకోవడానికి అదే గోల్ అవుతుంది. మాకు మంచి ఆరంభం వచ్చినప్పుడు రికార్డు స్కోర్ సాధించడానికి యత్నిస్తాం" అని పేర్కొన్నాడు.

### నాడు మొదటి కాల్ అభిషేక్ శర్మకే ..

వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేయగానే.. తొలుత మొబైల్ తీసి అభిషేక్ శర్మకు ఫోన్ చేసినట్లు ఇషాన్ కిషన్ వెల్లడించాడు. "నాడు ఫోన్ చేసిన వెంటనే.. మీరు నా నుంచి ఏం ఆశిస్తున్నారు. నేనొచ్చి ప్రతి బంతిని బాదాలనా..? అని ప్రశ్నించాను. దానికి అభిషేక్ స్పందిస్తూ.. 'అవును. అదే నీ పని. నువ్వు ఇక్కడికి రావడం.. ప్రతిబంతిని చితక్కొట్టడం. ఈ జట్టులో నువ్వు ఎంజాయ్ చేస్తావని అభిషేక్ చెప్పాడు. నేను ఈ మ్యాచ్‌కు ముందే దానిని ఫీల్ అయ్యాను. నాకు అందిన మెసేజ్ చాలా స్పష్టంగా ఉంది. బంతి కనిపిస్తే.. వీరబాదుడు బాదడమే. మ్యాచ్‌లో ప్రతిక్షణం ఆస్వాదించడం. ఈ టోర్నీ మొత్తం మేము అలానే ఆడనున్నాం. మేము చాలా పటిష్ఠమైన స్థితిలో ఉన్నా సరే.. ప్రతి మ్యాచ్‌లో అలానే ఆడతాము" అని ఇషాన్ వెల్లడించాడు.

### బీసీసీఐ కాంట్రాక్టుపై..

ఈసందర్భంగా బీసీసీఐ కాంట్రాక్టు నుంచి తొలగించడంపై ఇషాన్‌ను ప్రశ్నించగా.. సానుకూల దృక్పథంతో స్పందించాడు. "పరిస్థితి ఏదైనా సరే.. చెడు గురించి ఆలోచించే వ్యక్తిని కాదు. వర్తమానంలో జీవిస్తాను. బాగా ఆడటం ముఖ్యం.. అది నాకు కూడా మంచిది. నేను ఏం చేస్తానో చివరికి అదే నాకు ఉపయోగపడుతుంది. ప్రతికూల ఆలోచనలు మొత్తం పక్కన పెట్టాలని నిర్ణయించుకొన్నాను. భవిష్యత్తు పైనే దృష్టిపెట్టాను" అని చెప్పాడు.

### మలప్పురం మణికట్టు మాంత్రికుడు విఘ్నేశ్..

### మరో కుల్‌దీప్ అవుతాడా?

హైదరాబాద్ జట్టు నుంచి అత్యంత వేగవంతమైన మూడో శతకం చేసిన బ్యాటర్‌గా ఇషాన్ నిలిచాడు. గతంలో ట్రావిస్ హెడ్, డేవిడ్ వార్నర్‌లు ఈ జాబితాలో ఉన్నారు. నిన్నటి మ్యాచ్లో ఇషాన్ 47 బంతుల్లో 106

# మలప్పురం మణికట్టు మాంత్రికుడు విఘ్నేశ్.. మరో కుల్‌దీప్ అవుతాడా?

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్.. యువ క్రికెటర్లకు అద్భుతమైన వేదిక అని మరోసారి రుజువైంది. టీమ్ఇండియాకు ఆడుతోన్న చాలామంది కుర్రాళ్లు ఈ లీగ్‌లోనే మెరిసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించారు. ఈ జాబితాలోకి మరో యువ స్పిన్నర్ విఘ్నేశ్ పుతుర్ చేరాడు. తొలిసారి ఐపీఎల్‌లో అడుగుపెట్టిన ఈ కుర్రాడు నాణ్యమైన ప్రదర్శనతో దిగ్గజం ఎంఎస్ ధోనీ నుంచి మెప్పు పొందడం విశేషం. ముంబయి తరఫున బరిలోకి దిగిన విఘ్నేశ్ నాలుగు ఓవర్ల కోటాలో 32 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. స్పిన్ బౌలింగ్‌ను దంచేసే దీపక్ హుడా, శివమ్ దూబెను ఔట్ చేశాడు. దూకుడుగా ఆడిన రుతురాజ్‌ను కూడా పెవిలియన్‌కు పంపాడు. రోహిత్‌కు బదులు ఇంపాక్ట్‌గా వచ్చి సత్తా చాటాడు. మరి ఇలాంటి ప్రదర్శన చేసిన విఘ్నేశ్ చిన్నప్పటినుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరాడంటే అద్భుతమనే చెప్పాలి.



### తండ్రి ఆటో డ్రైవర్..

24 ఏళ్ల విఘ్నేశ్ కేరళ తరఫున సీనియర్ క్రికెట్ ఆడుతున్నాడు. అతడి తండ్రి సునీల్ కుమార్ ఓ ఆటో డ్రైవర్. విఘ్నేశ్ తల్లి బిందు.. గృహిణి. ఆర్థికంగా కష్టాలు ఉన్నా సరే అతడి ఇష్టాలను మాత్రం కాదనకుండా పెంచారు. క్రికెట్ ప్రయాణం కొనసాగించడంలో వీరి పాత్రే కీలకం. మలప్పురంలో పుట్టిన విఘ్నేశ్ క్రికెట్ పాఠాలను నేర్చుకొనేందుకు త్రిస్సూర్‌కు మారిపోయాడు. కళాశాల స్థాయిలో అతడు మీడియం పేసర్‌గా మొదలుపెట్టిన అతడు తర్వాత స్పిన్నర్‌గా



మారాడు. మాస్టర్ ఆఫ్ లిటరేచర్ చేసిన సెయింట్ థామస్ కాలేజీ తరఫున అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించాడు. దీంతో కేరళ క్రికెట్ లీగ్ తొలి సీజన్‌లో అలెప్పీ రిపిల్స్ జట్టుకు ఆడే అవకాశం దక్కింది. ఆ తర్వాత తమిళనాడు ప్రీమియర్‌లీగ్‌లోనూ అడుగు పెట్టాడు. కేరళ తరఫున అండర్-23 క్రికెట్ ఆడాడు.

### మరో కుల్‌దీప్ అవుతాడా?

కేసీఎల్ సమయంలో ముంబయి ఇండియన్స్ అతడిలోని ప్రతిభను గుర్తించింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.30 లక్షలకు సొంతం చేసుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు అతడిని %బూా%20 లీగ్‌కు పంపించింది. అక్కడ ముంబయి కేప్‌టౌన్ జట్టు నెట్‌బౌలర్‌గా సేవలందించాడు. రషీద్‌ఖాన్ వంటి టాప్ స్పిన్నర్‌తో ట్రైనింగ్ అయ్యే అవకాశం విఘ్నేశ్‌కు దక్కింది. అతడిని చూస్తుంటే మరో కుల్‌దీప్ యాదవ్‌లా అవుతాడని ప్రముఖ కామెంటేటర్ హర్షాభోగ్లే వ్యాఖ్యానించాడు. చెన్నైతో మ్యాచ్‌లోనూ 70 కి.మీ. వేగంతో ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ సంధించే ఫ్లైటెడ్ డెలివరీలను ఆడటంలో బ్యాటర్లకు ఇబ్బంది తప్పలేదు. కుల్‌దీప్‌లా స్లో టర్న్ బంతులను వేయడంలో విఘ్నేశ్ కూడా నేర్పరే అనేది క్రికెట్ విశ్లేషకుల మాట. మణికట్టుతో అద్భుతాలు కుల్‌దీప్‌ను రిప్లేస్ చేయదగ్గ నైపుణ్యం విఘ్నేశ్‌లో ఉంది.

### ధోనీ నుంచి ప్రశంసలు..


ఒక దశలో ముంబయితో మ్యాచ్‌ను సులువుగా సీఎస్కే సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. లక్ష్యం కూడా 160 లోపే కావడమే దీనికి కారణం. రచిన్ (65లి), రుతురాజ్ (53) హాఫ్ సెంచరీలు చేశారు. అంతా సాఫీగా సాగిపోతున్నవేళ.. విఘ్నేశ్ బౌలింగ్‌తో ముంబయి చివరివరకూ పోరాడేలా చేశాడు. దీంతో యువ క్రికెటర్ ప్రదర్శనను చూసిన ధోనీ మ్యాచ్ చివర్లో ప్రత్యేకంగా అభినందించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాలనుకొనే కుర్రాడికి ఇంతకుమించిన గొప్ప జ్ఞాపకం ఇంకేం ఉంటుంది. ఇలాగే కొనసాగితే తప్పకుండా జాతీయ జట్టులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

# రాగానే మొదలెట్టేశారు..

పుష్కర కాలం పాటు నిలిచిన ఐపీఎల్ అత్యధిక స్కోరు రికార్డును నిరుడు ఒకే సీజన్లో మూడుసార్లు దాటి సంచలనం రేపిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. లీగ్‌లో అప్పటిదాకా చూడని విధంగా ఆ జట్టు బ్యాటర్లు సాగించిన విధ్వంసకాండ ఒక చరిత్ర.

ఇషాన్ కిషన్ 106 నాటౌట్‌బీ 47 బంతుల్లో 11ఐ4, 4ఐ6

పుష్కర కాలం పాటు నిలిచిన ఐపీఎల్ అత్యధిక స్కోరు రికార్డును నిరుడు ఒకే సీజన్లో మూడుసార్లు దాటి సంచలనం రేపిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. లీగ్‌లో అప్పటిదాకా చూడని విధంగా ఆ జట్టు బ్యాటర్లు సాగించిన విధ్వంసకాండ ఒక చరిత్ర. కొత్త సీజన్లో హైదరాబాద్ ఇంకా రెచ్చిపోతుందని, 300 స్కోరుతో రికార్డు నెలకొల్పడమూ ఖాయమన్న అంచనాలు! ఈ అంచనాలకు ఏమాత్రం తగ్గేదే లేదని చాటింది సన్‌రైజర్స్! ఆరంభ మ్యాచ్ కదా ఆచితూచి ఆడుదామనేమీ అనుకోలేదు హైదరాబాద్ బ్యాటర్లు. క్రీజులోకి అడుగు పెట్టడం ఆలస్యం.. ఊచకోత మొదలుపెట్టేశారు. హెడ్, అభిషేక్, నితీశ్, క్లాసెన్ తమలో గత సీజన్ వాడి ఏమాత్రం తగ్గలేదని చాటారు. కొత్తగా ఆరెంజ్ జెర్సీ తొడుక్కున్న ఇషాన్ కిషన్.. ఆరంభ మ్యాచ్‌లోనే ఆ జట్టు మార్కు విధ్వంసాన్ని అలవాటు చేసుకుని ఏకంగా సెంచరీ బాదేశాడు. ఇంకేముంది ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోరుతో ఈ సీజన్లో హైదరాబాద్ వేట ఘనంగా ఆరంభమైంది. బౌలర్ల ఘోర వైఫల్యం తర్వాత రాయల్స్ బ్యాటుతో దూకుడు చూపించినప్పటికీ.. లక్ష్యం కొండంత ఉండడంతో ఓటమి వైపే నిలబడక తప్పలేదు.



ఐపీఎల్-18ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తన మార్కు విధ్వంసంతో మొదలుపెట్టింది. ఆదివారం సొంతగడ్డపై రాజస్థాన్ బౌలింగ్‌ను ఊచకోత కోసిన సన్‌రైజర్స్.. 44 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట ఇషాన్ కిషన్ (106 నాటౌట్‌బీ 47 బంతుల్లో 11ఐ4, 4ఐ6) విధ్వంసక సెంచరీకి ట్రావిస్ హెడ్ (67బీ 31 బంతుల్లో 9ఐ4, 3ఐ6), క్లాసెన్ (34బీ 14 బంతుల్లో 5ఐ4, 1ఐ6), నితీశ్ కుమార్ రెడ్డి (30బీ 15 బంతుల్లో 4ఐ4, 1ఐ6), అభిషేక్ శర్మ (24బీ 11 బంతుల్లో 5ఐ4) మెరుపులు తోడవడంతో సన్‌రైజర్స్ 6 వికెట్లకు 286 పరుగులు చేసింది. రాయల్స్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే (3/44), తీక్షణ (2/52) పర్వాలేదనిపించారు. అనంతరం రాయల్స్ కూడా బ్యాటుతో దీటైన బదులే ఇచ్చినప్పటికీ.. చివరికి 242/6కు పరిమితమైంది. వేలి గాయం వల్ల ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడిన సంజు శాంసన్ (66బీ 37 బంతుల్లో 7ఐ4, 4ఐ6)తో పాటు ధ్రువ్ జురెల్ (70బీ 35 బంతుల్లో 5ఐ4, 6ఐ6), హెట్‌మయర్ (42బీ 23 బంతుల్లో 1ఐ4, 4ఐ6), శుభమ్ దూబె (34 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1ఐ4, 4ఐ6) చెలరేగారు. సిమర్‌జీత్ (2/46), హర్షల్‌పటేల్ (2/34) రాయల్స్‌ను దెబ్బ తీశారు. ఇషాన్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. రేసులో లేదు కానీ..: ఛేదనలో రాజస్థాన్‌కు ఏ దశలోనూ విజయానికి రేసులో లేదు. అసలా జట్టు ఇన్నింగ్స్ ఆరంభమైన తీరు చూస్తే.. హైదరాబాద్ స్కోరులో సగమైనా సాధిస్తుందా అనిపించింది. ఓపెనర్ జైస్వాల్ (1)తో పాటు రియాన్ పరాగ్ (4), నితీశ్ రాణా (11) ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో రాయల్స్ ఛేదన పేలవంగా మొదలైంది. సిమర్‌జీత్ ఒకే ఓవర్లో 2 వికెట్లు తీసి ఆరంభంలోనే ఆ జట్టును గట్టి దెబ్బ తీశాడు. అయితే శాంసన్, ధ్రువ్ జురెల్ చెలరేగిపోవడంతో రాజస్థాన్ చాలా పెద్ద స్కోరే సాధించింది. మొదట్లో రాయల్స్‌పై బాగా ఒత్తిడి పెంచిన హైదరాబాద్ బౌలర్లు తర్వాత తేలిపోయారు. శాంసన్, జురెల్ ఉన్నంతసేపు యథేచ్ఛగా షాట్లు ఆడారు. ఇద్దరూ అర్ధశతకాలు పూర్తి చేసుకున్నారు. శతక భాగస్వామ్యం (111) నెలకొల్పిన వీళ్లిద్దరూ స్వల్ప వ్యవధిలో వెనుదిరిగినా.. విధ్వంసం ఆగలేదు. హెట్‌మయర్, శుభమ్ దూబె సిక్సర్ల మోతను కొనసాగించారు. ఆ జట్టుకు మంచి ఆరంభం దక్కితే అంత పెద్ద లక్ష్యాన్ని కూడా ఛేదించేసేదేమో. ఓటమి ముందే ఖరారైనప్పటికీ.. భారీ స్కోరు చేయడంతో కొంత సంతృప్తిగానే మ్యాచ్‌ను ముగించింది రాయల్స్.

హెడ్ 67

మెరుపులే మెరుపులు..: మొదట టాస్ గెలిచి సన్‌రైజర్స్‌కు బ్యాటింగ్ అప్పగించిన రాజస్థాన్ తాత్కాలిక కెప్టెన్ రియాన్ పరాగ్.. అందుకు ఎంతో చింతించే ఉంటాడు. ఓవైపు బ్యాటింగ్‌కు పూర్తి అనుకూలంగా ఉన్న పిచ్.. మరోవైపు పేలవ బౌలింగ్.. ఇంకోవైపు సాదాసీదా ఫీల్డింగ్.. మామూలుగానే రెచ్చిపోయి ఆడే సన్‌రైజర్స్ బ్యాటర్లకు ఇంత అనుకూల పరిస్థితుల్లో ఎలా ఊరుకుంటారు? ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ అలవాటైన రీతిలో ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోస్తే.. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ మరింతగా రెచ్చిపోయాడు. నితీశ్ కుమార్, క్లాసెన్ సైతం ఉన్నంతసేపు విధ్వంసం సృష్టించారు. ఫలితంగా ఐపీఎల్ చరిత్రలోనే రెండో అత్యధిక స్కోరును అందుకుంది హైదరాబాద్. తొలి రెండు ఓవర్లలో సన్‌రైజర్స్ 24 పరుగులు సాధించగా.. అసలు విధ్వంసం తర్వాతి ఓవర్లో మొదలైంది. ఫారూఖీ బౌలింగ్‌లో అభిషేక్ హ్యాట్రిక్ ఫోర్లు కొడితే.. హెడ్ కళ్లు చెదిరే సిక్సర్ బాదాడు. ఈ ఓవర్లో మొత్తం 21 పరుగులు వచ్చాయి. ఈ దశలో అభిషేక్‌ను స్పిన్నర్ తీక్షణ ఔట్ చేశాడు. కానీ ఈ వికెట్‌తో రాయల్స్ పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లయింది. సన్‌రైజర్స్ తరఫున తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ చెలరేగిపోయాడు. అయితే కిషన్ రెచ్చిపోవడానికి ముందే హెడ్ విధ్వంసం పతాక స్థాయికి చేరుకుంది. అయిదో ఓవర్లో బౌలింగ్‌కు వచ్చిన ఆర్చర్‌కు అతను నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో స్వాగతం పలికాడు. పవర్ ప్లే ముగిసే సరికే సన్‌రైజర్స్ 94 పరుగులు చేయగా.. హెడ్ 21 బంతుల్లోనే అర్ధశతకం అందుకున్నాడు. హెడ్ ఊపు చూస్తే సెంచరీ ఖాయమనిపించింది. కానీ తుషార్ అతణ్ని ఔట్ చేసి రాయల్స్‌కు కాస్త ఉపశమనాన్ని అందించాడు. హెడ్ ఔటయ్యాక కొన్ని ఓవర్ల పాటు స్కోరు వేగం తగ్గింది. కానీ ఆర్చర్ తన రెండో స్పెల్ కోసం బౌలింగ్‌కు వచ్చి హైదరాబాద్ ఇన్నింగ్స్‌కు మళ్లీ ఊపు తెచ్చాడు. అతను వేసిన 13వ ఓవర్లో ఇషాన్ మూడు సిక్సర్లు బాదేశాడు. ఈ క్రమంలో అతను 25 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. ఆ తర్వాత కూడా ఇషాన్‌ను రాయల్స్ బౌలర్లు ఆపలేకపోయారు. నితీశ్ సైతం సమయోచితంగా షాట్లు ఆడుతూ స్కోరు పెంచాడు. అతను ఔటయ్యాక వచ్చిన క్లాసెన్ సైతం తనదైన శైలిలో భారీ షాట్లు ఆడడంతో స్కోరు బోర్డు పట్ట పగ్గాల్లేకుండా దూసుకెళ్లింది. 18వ ఓవర్ ముగిసేసరికి 86పై ఉన్న కిషన్.. తర్వాతి ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు బాది, ఒక డబుల్ తీసి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. చివర్లో టపటపా వికెట్లు పడిపోవడంతో సన్‌రైజర్స్ అత్యధిక స్కోరు రికార్డుకు అత్యంత చేరువలో ఆగిపోయింది. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) జైస్వాల్ (బి) తీక్షణ 24బీ హెడ్ (సి) హెట్‌మయర్ (బి) తుషార్ 67బీ ఇషాన్ నాటౌట్ 106బీ నితీశ్ కుమార్ (సి) జైస్వాల్ (బి) తీక్షణ 30బీ క్లాసెన్ (సి) పరాగ్ (బి) సందీప్ 34బీ అనికేత్ (సి) ఆర్చర్ (బి) తుషార్ 7బీ మనోహర్ (సి) పరాగ్ (బి) తుషార్ 0బీ కమిన్స్ నాటౌట్ 0బీ ఎక్స్‌ట్రాలు 18 మొత్తం: (20 ఓవర్లలో 6 వికెట్లకు) 286బీ వికెట్ల పతనం: 1-45, 2-130, 3-202, 4-258, 5-279, 6-279బీ బౌలింగ్: ఫారూఖీ 3-0-49-0బీ తీక్షణ 4-0-52-2బీ ఆర్చర్ 4-0-76-0బీ సందీప్ శర్మ 4-0-51-1బీ నితీశ్ రాణా 1-0-9-0బీ తుషార్ దేశ్‌పాండే 4-0-44-3 రాజస్థాన్ ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) మనోహర్ (బి) సిమర్‌జీత్ 1బీ శాంసన్ (సి) క్లాసెన్ (బి) హర్షల్ 66బీ పరాగ్ (సి) కమిన్స్ (బి) సిమర్‌జీత్ 4బీ నితీశ్ రాణా (సి) కమిన్స్ (బి) షమి 11బీ జురెల్ (సి) ఇషాన్ (బి) జంపా 70బీ హెట్‌మయర్ (సి) మనోహర్ (బి) హర్షల్ 42బీ శుభమ్ నాటౌట్ 34బీ ఆర్చర్ నాటౌట్ 1బీ ఎక్స్‌ట్రాలు 13 మొత్తం: (20 ఓవర్లలో 6 వికెట్లకు) 242బీ వికెట్ల పతనం: 1-20, 2-24, 3-50, 4-161, 5-161, 6-241బీ బౌలింగ్: షమి 3-0-33-1బీ సిమర్‌జీత్ 3-0-46-2బీ కమిన్స్ 4-0-60-0బీ అభిషేక్ 2-0-17-0బీ జంపా 4-0-48-1బీ హర్షల్ 4-0-34-2



వచ్చాడు.. దంచాడు

ఐపీఎల్ కెరీర్ ఆరంభం నుంచి ముంబయి ఇండియన్స్‌కు ఆడుతూ వచ్చిన యువ బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను ఈసారి సన్‌రైజర్స్ రూ.11.25 కోట్ల భారీ రేటు పెట్టి సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ముంబయి జట్టులో అంతర్భాగంగా ఉన్న ఇషాన్, కొత్త జట్టు సన్‌రైజర్స్ తరఫున ఏమేర రాణిస్తాడో అనుకుంటే.. తొలి మ్యాచ్‌లోనే సంచలన ఇన్నింగ్స్ ఆడేశాడు. కీలకమైన మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి 45 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. పవర్, టైమింగ్ జోడించి అతను సిక్సర్లు బాదిన తీరు అమోఘం. ప్రపంచంలోనే వేగవంతమైన బౌలర్లలో ఒకడైన ఆర్చర్‌ను ఏమాత్రం లెక్క చేయకుండా తన బంతులను స్టాండ్స్‌లోకి మళ్లించిన వైనానికి స్టేడియంలో ప్రేక్షకులు మంత్రముగ్ధులైపోయారు. తొలి మ్యాచ్‌లోనే ఆరెంజ్ ఆర్మీ మనసు దోచి సన్‌రైజర్స్ విధ్వంసకారుల్లో ఒకడైపోయాడు ఇషాన్.

ఐపీఎల్‌లో ఇషాన్‌కు ఇదే తొలి సెంచరీ. 286

ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ స్కోరు. ఐపీఎల్‌లో ఇది రెండో అత్యధికం. అత్యధిక స్కోరు రికార్డు కూడా హైదరాబాద్ పేరు మీదే ఉంది. నిరుడు బెంగళూరుపై 287/3తో ఆ జట్టు రికార్డు నెలకొల్పింది.

రికార్డు చిక్కినట్లే చిక్కి..

గత సీజన్లో ఐపీఎల్ అత్యధిక స్కోరు రికార్డును మూడుసార్లు దాటిన సన్‌రైజర్స్.. ఈసారి తొలి మ్యాచ్‌లోనే మళ్లీ రికార్డును బద్దలు కొట్టేలా కనిపించింది. కానీ త్రుటిలో రికార్డును చేజార్చుకుంది. 19 ఓవర్లకు హైదరాబాద్ స్కోరు 273/4. కిషన్ అప్పుడే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. చివరి ఓవర్లో 15 పరుగులు సాధించి రికార్డు (287/3)ను బద్దలు కొట్టడం కష్టమేమీ కాదనిపించింది. పైగా తొలి బంతికే అనికేత్ సిక్సర్ బాదాడు. కానీ వరుస బంతుల్లో అనికేత్, అభినవ్ మనోహర్ ఔటైపోగా.. 4, 5 బంతులకు కలిపి 3 పరుగులే వచ్చాయి. చివరి బంతికి సిక్సర్ బాదాల్సి ఉండగా.. ఇషాన్ ఫోరే కొట్టడంతో రెండో అత్యధిక స్కోరుతో సన్‌రైజర్స్ సరిపెట్టుకుంది.

ఆర్చర్ ఖాతాలో చెత్త రికార్డు ఆర్చర్

కొన్నేళ్ల విరామం తర్వాత ఐపీఎల్‌లో అడుగు పెట్టిన ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్‌కు తొలి మ్యాచ్‌లో ఘోర పరాభవం తప్పలేదు. అతను ఓ ఐపీఎల్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్‌గా చెత్త రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఆర్చర్ 4 ఓవర్లలో ఏకంగా 76 పరుగులు ఇచ్చాడు. గత ఏడాది గుజరాత్ బౌలర్ మోహిత్ శర్మ (73) పేరిట నమోదైన రికార్డు బద్దలైంది.

# చెన్నై బోణీ.. ముంబయిపై గెలుపు

156 పరుగులు.. ముంబయితో మ్యాచ్‌లో చెన్నై లక్ష్యమిది. 78/1తో ఆ జట్టు అలవోకగానే గెలిచేలా కనిపించింది. అయితే ముంబయి బౌలర్లు పుంజుకోవడంతో సీఎస్కే ఒత్తిడిలో పడింది. మ్యాచ్ ఉత్కంఠగా మారింది.


### నూర్ అహ్మద్ 4/18

156 పరుగులు.. ముంబయితో మ్యాచ్‌లో చెన్నై లక్ష్యమిది. 78/1తో ఆ జట్టు అలవోకగానే గెలిచేలా కనిపించింది. అయితే ముంబయి బౌలర్లు పుంజుకోవడంతో సీఎస్కే ఒత్తిడిలో పడింది. మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ నిలిచిన చెన్నై.. ఐపీఎల్-18లో బోణీ కొట్టింది. రచిన్, రుతురాజ్ బ్యాట్‌తో.. నూర్, ఖలీల్ బంతితో విజయంలో కీలకమయ్యారు. 2012 నుంచి ముంబయి తన తొలి మ్యాచ్‌లో గెలవకపోవడం విశేషం. ఐపీఎల్-18లో చెన్నై సూపర్‌కింగ్స్ శుభారంభం చేసింది. ఆదివారం ఆ జట్టు 4 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్‌ను ఓడించింది. మొదట ముంబయి 9 వికెట్లకు 155 పరుగులు చేసింది. తిలక్‌వర్మ (31బీ 25 బంతుల్లో 2ఐ4, 2ఐ6) టాప్ స్కోరర్. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' నూర్ అహ్మద్ (4/18), ఖలీల్ అహ్మద్ (3/29) ప్రత్యర్థిని కట్టడి చేశారు. రచిన్ రవీంద్ర (65 నాటౌట్‌బీ 45 బంతుల్లో 2ఐ4, 4ఐ6), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (53బీ 26 బంతుల్లో 6ఐ4, 3ఐ6) మెరుపులతో లక్ష్యాన్ని చెన్నై 19.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ముంబయి బౌలర్లలో విఘ్నేశ్ (3/32) ఆకట్టుకున్నాడు.

రచిన్ 65 నాటౌట్

రుతురాజ్ దూకుడు: లక్ష్యం మరీ పెద్దది కాకపోయినా ఆరంభంలో చెన్నై తడబడింది. రెండు ఓవర్లకు ఆ జట్టు స్కోరు 12 పరుగులే.. పైగా రాహుల్ త్రిపాఠి (2) ఔటైపోయాడు. ఈ స్థితిలో మరోవైపు ఓపెనర్ రచిన్ నిలవగా.. రుతురాజ్ గైక్వాడ్ దూకుడుగా ఆడాడు. దీపక్ చాహర్ (4వ ఓవర్) బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ బాదిన అతడు...శాంట్నర్ వేసిన ఆరో ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లు కొట్టడంతో స్కోరు పరుగులెత్తింది. ఇదే జోరులో 22 బంతుల్లోనే రుతురాజ్ అర్ధసెంచరీ అందుకున్నాడు. రోహిత్ స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన విఘ్నేశ్.. రుతురాజ్‌ను ఔట్ చేసి ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. ఒక దశలో 78/1తో లక్ష్యం దిశగా దూసుకెళ్తున్న చెన్నై 116/5తో తడబడింది. ఒకవైపు రచిన్ జాగ్రత్తగా ఆడుతున్నా.. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లే పెవిలియన్ చేరారు. సమీకరణం (35 బంతుల్లో 40) తేలిగ్గానే ఉన్నా.. పిచ్ బౌలర్లకు సహకరిస్తుండడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ ఈ స్థితిలో జడేజాతో కలిసి రచిన్ నెమ్మదిగా లక్ష్యాన్ని కరిగించాడు. చివరి మూడు ఓవర్లలో 21 పరుగులు అవసరం కాగా.. రచిన్ 18వ ఓవర్లో రెండు సిక్స్‌లు బాది చెన్నైకి విజయాన్ని ఖాయం చేశాడు. ముంబయి కట్టడి: అంతకుముందు ముంబయిని చెన్నై బౌలర్లు కట్టడి చేశారు. ముఖ్యంగా స్పిన్నర్ నూర్ అహ్మద్, పేసర్ ఖలీల్ అహ్మద్ క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బ తీశారు. తొలిసారి చెన్నైకి ఆడుతున్న వీళ్లిద్దరూ ముంబయి బ్యాటర్లను కుదురుకోనీయలేదు. దీంతో ముంబయి 36/3తో ఆరంభంలోనే ఇబ్బందుల్లో పడింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రోహిత్ (0) డకౌట్ కాగా.. రికిల్‌టన్ (13), విల్‌జాక్స్ (11) రాణించలేకపోయారు. ఈ స్థితిలో తిలక్‌వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (29) నిలిచారు. కుదురుకుని స్కోరు పెంచే ప్రయత్నం చేశారు. కానీ దూకుడుగా ఆడలేకపోయారు. అయితే తక్కువ వ్యవధిలో సూర్యతో పాటు తిలక్, రాబిన్ మింజ్ (3)లను ఔట్ చేసిన నూర్ అహ్మద్.. ముంబయిని మరింత కష్టాల్లో నెట్టాడు. ఏడాది తర్వాత మళ్లీ బరిలో దిగిన 43 ఏళ్ల ధోని.. వికెట్ల వెనుక మెరుపులా కదిలి సూర్యకుమార్‌ను తనదైన శైలిలో రెప్పపాటులో స్టంపౌట్ చేసిన తీరు ఆకట్టుకుంది. ఒక దశలో ముంబయి 128/8తో తక్కువ స్కోరుకే ఆలౌటయ్యేలా కనిపించింది. అయితే ఆఖర్లో దీపక్ చాహర్ (28 నాటౌట్‌బీ 15 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బ్యాట్ ఝుళిపించడంతో పోరాడే స్కోరు చేయగలిగింది. చివరి రెండు ఓవర్లలో ముంబయి 27 పరుగులు రాబట్టింది. నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్‌తో పాటు ఎలీస్ (1/38), అశ్విన్ (1/31) కూడా రాణించారు.





సత్యనారాయణ రాజు

తెలుగు కుర్రాడు పెన్మత్స సత్యనారాయణ రాజు ఈ మ్యాచ్‌లో ముంబయి తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. 25 ఏళ్ల ఈ కాకినాడ పేసర్ ఒక ఓవర్ వేసి 13 పరుగులు ఇచ్చాడు. ముంబయి ఇన్నింగ్స్: రోహిత్ (సి) శివమ్ దూబె (బి) ఖలీల్ 0బీ రికిల్‌టన్ (బి) ఖలీల్ 13బీ విల్ జాక్స్ (సి) శివమ్ దూబె (బి) అశ్విన్ 11బీ సూర్యకుమార్ (స్టంప్డ్) ధోని (బి) నూర్ అహ్మద్ 29బీ తిలక్‌వర్మ ఎల్బీ (బి) నూర్ అహ్మద్ 31బీ రాబిన్ మింజ్ (సి) జడేజా (బి) నూర్ అహ్మద్ 3బీ నమన్ ధీర్ (బి) నూర్ అహ్మద్ 17బీ శాంట్నర్ ఎల్బీ (బి) ఎలీస్ 11బీ దీపక్ చాహర్ నాటౌట్ 28బీ బౌల్ట్ (సి) రుతురాజ్ (బి) ఖలీల్ 1బీ సత్యనారాయణ రాజు నాటౌట్ 1బీ ఎక్స్‌ట్రాలు 10 మొత్తం: (20 ఓవర్లలో 9 వికెట్లకు) 155బీ వికెట్ల పతనం: 1-0, 2-21, 3-36, 4-87, 5-95, 6-96, 7-118, 8-128, 9-141బీ బౌలింగ్: ఖలీల్ అహ్మద్ 4-0-29-3బీ సామ్ కరన్ 1-0-13-0బీ నాథన్ ఎలీస్ 4-0-38-1బీ అశ్విన్ 4-0-31-1బీ జడేజా 3-0-21-0బీ నూర్ అహ్మద్ 4-0-18-4 చెన్నై ఇన్నింగ్స్: రచిన్ రవీంద్ర నాటౌట్ 65బీ రాహుల్ త్రిపాఠి (సి) రికిల్‌టన్ (బి) దీపక్ 2బీ రుతురాజ్ (సి) జాక్స్ (బి) విఘ్నేశ్ 53బీ శివమ్ దూబె (సి) తిలక్ (బి) విఘ్నేశ్ 9బీ హుడా (సి) రాజు (బి) విఘ్నేశ్ 3బీ సామ్ కరన్ (బి) జాక్స్ 4బీ జడేజా రనౌట్ 17బీ ధోని నాటౌట్ 0బీ ఎక్స్‌ట్రాలు 5 మొత్తం: (19.1 ఓవర్లలో 6 వికెట్లకు) 158బీ వికెట్ల పతనం: 1-11, 2-78, 3-95, 4-107, 5-116, 6-152బీ బౌలింగ్: బౌల్ట్ 3-0-27-0బీ దీపక్ చాహర్ 2-0-18-1బీ సత్యనారాయణ రాజు 1-0-13-0బీ శాంట్నర్ 2.1-0-24-0బీ జాక్స్ 4-0-32-1బీ విఘ్నేశ్ 4-0-32-3బీ నమన్ ధీర్ 3-0-12-0

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com